

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అన్నమయ్య

పేజీలు 8

గురువారం | 27 నవంబర్ 2025









# సిద్ధవటంలో టిడిపికి పూర్వవైభవం తీసుకొద్దాం

* మండల తెలుగుదేశం కార్యాలయాన్ని ప్రారంభించిన చమర్తి
* కదిలిన పసుపు సైన్యం - వైసిపి పార్టీని భూస్థాపితం చేస్తాం
* పేదల భూములు అన్యాక్రాంతం చేసిన వైసిపి నేతలపై ఫిర్యాదు చేయండి
* రాజంపేట నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ చమ్మర్థి జగన్మోహన్ రాజు

**సిద్ధవటం,మేజర్ న్యూస్:** వైసిపి నేతలు అధికారాన్ని అడ్డం పెట్టుకొని నిరుపేదల భూములు, స్థలాలు వైసిపి ప్రభుత్వంలో అన్యాక్రాంతాలు చేశారని రాజంపేట నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్రాజు తెలిపారు. మండల కేంద్రమైన సిద్ధవటం, ఎగువపేట పోలీస్ లైన్క్రాస్ వద్ద టిడిపి మండల నూతన పార్టీ కార్యాలయాన్ని టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు బుధవారం ప్రారంభించారు. ఆయనకు మండల టిడిపి నేతలు డప్పు వాయిద్యాలతో ఘన స్వాగతం పలికి మాలలు వేశారు. పార్టీ వ్యవస్థాపకుడు కీర్తిశేషులు నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా టిడిపి ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు మాట్లాడుతూ రాష్ట్ర నాయకత్వం సూచన మేరకు సిద్ధవటం లో మండల టిడిపి కార్యాలయం ప్రారంభించామని, మండలంలో ఉన్న 18 గ్రామాల ప్రజల పరిష్కారం చేసేందుకే పార్టీ కార్యాలయం ఏర్పాటు చేశామని గత వైసీపీ ప్రభుత్వంలో నిరుపేదల భూములు ఇళ్ల స్థలాలు అధికారాన్ని అడ్డం పెట్టుకొని అడ్డగోలుగా భూ అన్యాక్రాంతం చేశారని, వైసిపి నేతల ఆగడాలు దౌర్జన్యాలు చేస్తే సహించే ప్రసక్తే లేదని అధికారం కోల్పోయి అంధకారంలో ఉన్నారని, మీరు చేసిన దౌర్జన్యాలు దోపిడీలు ప్రతి ఒక్కటి బయటికి తీసి ప్రజా కోర్టులో బట్టబయలు చేస్తామన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కొరకై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక దృష్టి పెట్టారని, సిద్ధవటం ఒంటిమిట్ట అభివృద్ధి కొరకై ప్రత్యేక ప్రణాళిక రూపొందించి అధినాయకత్వానికి తెలుపుతామని, ప్రజా దర్బార్ కార్యక్రమంలో ప్రజా సమస్యల పరిష్కారం చేయాలని ప్రజల ఫిర్యాదు చేసిన ప్రతి అర్జీ పరిష్కారం అయ్యే విధంగా మండల అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం చేయాలని తెలిపారు. వారానికి ఒక రోజు ప్రజా దర్బారులో సిద్ధవటం లో పాల్గొంటా అని తెలిపారు. రాబోయే స్థానిక ఎలక్షన్లో బూత్ స్థాయి నుండి టిడిపి విజయం కోసం ప్రతి కార్యకర్త ఒక సైనికుడుగా పనిచేసే వైసీపీ, పార్టీని భూస్థాపితం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తను గుర్తించి న్యాయం చేస్తామని, తెలుగుదేశం పార్టీకి బీసీ నేతలు ఎప్పుడు ఆదరిస్తూ ఉంటారని బీసీలకు న్యాయం చేసే విధంగా అధ్యక్ష పదవి బీసీలకు కట్టబెట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఖాది బోర్డు చైర్మన్ కే కే చౌదరి, రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కుప్పాల వెంకటసుబ్బయ్య, మండల టిడిపి అధ్యక్షులు రాజశేఖర్ యాదవ్, క్లస్టర్ ఇంచార్జ్ రాజా నాయుడు, మాజీ జడ్పిటిసి సభ్యుడు చలమయ్య, పార్లమెంటు కార్యదర్శి నాగ ముని రెడ్డి,అసెంబ్లీ బీసీ సెల్ అధ్యక్షుడు, చెంచయ్య నాయుడు, అసెంబ్లీ రైతు విభాగపు ప్రధాన కార్యదర్శి, మల్లు వెంకటసుబ్బారెడ్డి, పార్ల శ్రీనివాసులు జ్యోతి వెంకటసుబ్బారెడ్డిమండల టిడిపి మిగతా 2లో

# హరిజనవాడల అభివృద్ధి ప్రత్యేక దృష్టి

-ఎర్రగుట్ట హరిజన వాడలో సీతారాముల విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న చమర్తి

-హరిజనవాడ గ్రామాల అభివృద్ధికి సహకరిస్తా

-రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు

-చమర్తికి పూర్ణకుంభంతో స్వాగతం పలికిన పూజారులు మరియు ఆలయ కమిటీ సభ్యులు

**సుండుపల్లి,మేజర్ న్యూస్:** హరిజనవాడల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపడతామని, వారి సమస్యలు పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తామని, ఓట్ల కోసం కాకుండా ప్రతి హరిజనవాడలో మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా దృష్టి సారిస్తామని రాజంపేట టీడీపీ ఇంచార్జి చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. బుధవారం సుండుపల్లి మండలం పోలిమేరపల్లి గ్రామపంచాయతీ ఎర్రగుట్ట హరిజనవాడ మిగతా 2లో



# మా భూములు మాకు ఇప్పించండి మహాప్రభో

-రాజు గుంటుపల్లి బిసి కాలనీ వాసుల గోడు



**ఒంటిమిట్ట,మేజర్ న్యూస్:** కడప జిల్లా ఒంటిమిట్ట మండలం రాచగుడిపల్లి బిసి కాలనీ వారికి 2014 సెవెంత్ పేస్లో 40 కుటుం బాల వారికి ఒక్కొక్కరికి 60 సెంట్లు చొప్పున గత ప్రభుత్వం డివిజన్ చేసి భూములు కేటాయించిందని, అయితే అధికారులు పాసుపస్తకాలు మంజూరు చేయలేదని, వారికి కేటాయించిన భూములలో వేరొక దౌర్జన్యంగా సాగు చేసుకుంటు న్నారని ఒంటిమిట్ట మండల భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు భాను ప్రకాష్ రాజు జిల్లా రెవిన్యూ అధికారికి భూముల రైతులను తీసుకెళ్లి వినతి పత్రం అందజేశారు. అందుకు సంబంధించి 18 వన్ బీ లు అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇంతవరకు ప్రభుత్వం ఒక కుటుంబానికి కూడా పాస్ పుస్తకాలు మంజూరు చేయలేదని, వారికి కేటాయించిన భూములలో వేరే వ్యక్తులు దౌర్జన్యంగా భూములను చదును చేస్తూ కబ్జా చేస్తున్నారని, గ్రామస్తులంతా వెళ్లి వారిని అడ్డుకొనగా ఇది మా పూర్వీకుల భూమి మేము చదును చేసుకుంటాము ఎవరికి చెప్తారో చెప్పుకోండి అని భూములు గల రైతులను బెదిరిస్తున్నారని తెలిపారు. ఇదివరకు మండల రెవెన్యూ అధికారికి కూడా ఈ విషయమై రైతులు అర్జీలు ఇవ్వడం జరిగింది కానీ ఎటువంటి స్పందన లేదు వారి భూమికి సంబంధించిన ఎటువంటి ఆధారాలు ఆన్లైన్లో లేనప్పటికీ వారు భూములను చదును చేస్తున్నారనీ, దయవుంచి వారి భూములు హద్దులను చూపించి మరియు పాస్ పుస్తకాలు మంజూరు చేసి పేదలకు అధికారులను ఆయన కోరారు.

సూర్య
www.suryaa.com



## నిరుపయోగంగా పర్యాటకుల వసతి, సమాచార కేంద్రము భవనం



**నందలూరు మేజర్ న్యూస్:** సౌమ్యనాథ స్వామి వారి భక్తుల సేద తీరేందుకు పర్యాటకుల వసతి మరియు సమాచార కేంద్రము భవనము పర్యాటక శాఖ ఆధ్వర్యంలో లో నిర్మించడం జరిగినది. గత కొన్ని సంవత్సరాలుగా ఈ భవనం మూతబడి ఉండడం వల్ల మొత్తం తుప్పు పట్టిన ఇనుప మంచాలుతో ధూళి ,దుమ్ము, చెత్త చెదారం భవనం చుట్టూ పిచ్చి మొక్కలతో మద్యం బాటిల్లతో గాజు పెంకులతో నిండిపోయింది ఉంది. ఈ భవనం పక్కనే పంచాయతీ



కార్యాలయం ఉన్న దీనిని పట్టించుకున్న దాఖలాలు లేవని మండల జనసేనా నాయకుడు మస్తాన్ తెలిపారు. పంచాయతీకి సంబంధించిన చెత్త బండ్లు మరియు స్ట్రీట్ లైట్ ల బలుపులు నిల్వ చేసే గౌడవున్ లాగా ఈ భవనంను ఉపయోగించు కుంటున్న పంచాయతీ సిబ్బంది దీనిని పరిశుభ్రంగా ఉంచడం లో విఫలం చెందారు అని అన్నారు. అధికారులు అయినా పట్టించుకోవాలని మనస్పూర్తిగా ఆశిస్తున్నాను అని అన్నారు ఈ భవనము బదులుగా ఇక్కడ ఉన్న కాలేజీ స్కూల్లో సంబంధించిన ఒక గ్రంథాలయం గా ఏర్పాటు చేస్తే ప్రజలకు, అధికారులకు మరియు గ్రామస్తులకు విద్యార్థులకు ఎంతో మేలు చేసిన వారవుతారు అని ఆయన అన్నారు.

## బడుగు వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్.

### -సర్పంచ్ జంబు సూర్యనారాయణ



**నందలూరు మేజర్ న్యూస్:** నందలూరు మండలంలోని నాగిరెడ్డిపల్లె మేజర్ గ్రామపంచాయతీ ఆరవపల్లిలో ఉన్నటువంటి గ్రంథాలయం లో బుధవారం భారత దేశ రాజ్యాంగ దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం నకు ముఖ్య అతిథిగా నాగిరెడ్డి పల్లె సర్పంచ్ జంబు సూర్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసినివాళులర్పించారు ఈ సందర్భంగా గ్రంథాల గ్రంథాలయాధికారి రవిశంకర్ రాజు, సర్పంచ్ మాట్లాడుతూ సామాజిక న్యాయం స్వేచ్ఛ, సమానత్వం, సార్వభౌమత్వం వంటి విలువలకు పెద్దపీట వేస్తూ ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగాన్ని 1949 నవంబర్ 26న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రూపకల్పన చేయడం జరిగిందని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో రిటైర్డ్ డిప్యూటీ తాసిల్దార్ జయన్న,మంటి మారయ్య, రవీంద్ర రాజు, చలపతి, నాగరాజు, మాచుపల్లి రవికుమార్ గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు,

## మనమందరం భారతదేశ స్వాతంత్ర్య పౌరులం

**పీలేరు మేజర్ న్యూస్:** మనమందరం భారతదేశ స్వతంత్ర పౌరులం భారతదేశంలోని ఏ రాష్ట్రంలోనైనా స్థిర నివాసం ఉండవచ్చు . ఏ భాషలోనైనా చదువుకోవచ్చు మాట్లాడవచ్చు భూములను ఇండ్లను కొనుగోలు చేసుకోవచ్చు ,అమ్ముకోవచ్చును. ఇది భారత రాజ్యాంగం మనకు ఇచ్చిన హక్కు అని పీలేరు మండల రెవెన్యూ అధికారి శివకుమార్ తెలిపారు. 76వ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని బుధవారం స్థానిక ఎమ్మార్వో కార్యాలయంలో జరిగింది భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ముకుళ హస్తాలతో నమస్కరించారు అనంతరం రాజ్యాంగ ప్రతిని క్షుణ్ణంగా చదివి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శివశంకర్, డిప్యూటీ తాసిల్దార్ ఏం ప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ నంద్యాల వెంకటేష్, ఆర్ఐ మురుగయ్య, సి ఎస్ డి టి విజయ్ కుమార్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ జయంతి తోపాటు వీఆర్వోలు అందరూ పాల్గొన్నారు.







## హరిజనవాడల అభివృద్ధి ప్రత్యేక దృష్టి

-(మొదటి పేజీ తరువాయి)గ్రామస్తుల ఆహ్వానం మేరకు హాజరై గ్రామ దేవాలయం నందు సీతారాముల విగ్రహ ప్రతిష్టలో పాల్గొని స్వామివారి ఆశీర్వాదం తీసుకుని ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వాములవారి అనుగ్రహం గ్రామస్థులకు ఎల్లప్పుడూ ఉండాలని కోరారు. అదేవిధంగా ఈ సీజన్లో విష జ్వరాలు ప్రబలకుండా ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మహేష్ రాజు, సుండుపల్లి తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ మరియు మాజీ ఎంపీటీసీ మోహన్ బాబు నాయుడు, శివరామ నాయుడు, మండల ప్రధాన కార్యదర్శి ప్రసాద్ రాజు, గ్రామ అధ్యక్షుడు జనార్దన్ రాజు, ప్రధాన కార్యదర్శి గిరిబాబు, బిజెపి నాయకులు వెంకటరామరాజు, ఎస్సీ నాయకులు ప్రసాద్, నరేష్, సుబ్బరామ, అంజి, శంకర్ పలువురు కూటమి ప్రభుత్వ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.






## సిద్ధవటంలో టిడిపికి పూర్వవైభవం తీసుకొద్దాం

(మొదటి పేజీ తరువాయి)నేతలు, గ్రామ కమిటీ అధ్యక్షులు, నియోజకవర్గ మండల టిడిపి యూత్ నేతలు పాల్గొన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహారాజు ఆధ్వర్యంలో పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## లండన్ పర్యటన ముగించుకుని తిరిగి వచ్చిన సందర్భంగా సన్మానించిన బిజెపి నాయకులు

**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** బిజెపి అన్నమయ్య జిల్లా పార్టీ రథసారధి సాయి లోకేష్ గత వారంలో హౌస్ ఆఫ్ కామన్స్ యూకే లండన్ పర్యటన ముగించుకుని తిరిగి రాజంపేటకు విచ్చేసిన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసిన రైల్వే కోడూరు నియోజకవర్గ మాజీ కన్వీనర్ గడ్డం చంగల్ రాజు, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు తోట శ్రీనివాసులు, మాజీ అధ్యక్షులు జయప్రకాష్ నారాయణ వర్మ, మండల అధ్యక్షులు సాయం శ్రీధర్, ప్రధాన కార్యదర్శి కుప్పాల కిరణ్, సోషల్ మీడియా కన్వీనర్ కుంభకోణం సాయి ఆచారి, మహిళా నాయకురాలు శ్రీమతి కుప్పాల జ్యోతి, ఉపాధ్యక్షులు జి, సుబ్రహ్మణ్యం, మరియు పుల్లంపేట మండల అధ్యక్షులు కమలాపురం మనోహర్ రెడ్డి, సీనియర్ నాయకులు కంబాల శ్రీనివాసులు,పెనగలూరు మండల అధ్యక్షులు కోనేటి రెడ్డి



క్రిష్ణా రాయల్, చిట్వేల్ మండల ప్రధాన కార్యదర్శి ఆదిలక్షుమ్మ, రాచకొండ చంద్రశేఖర్ మరియు సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని జిల్లా అధ్యక్షులు వారిని కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## అన్నదాత సుఖీభవ పథకం రైతులకు ఒక వరం

**సుండుపల్లి మేజర్ న్యూస్:** సుండుపల్లి మండలం జి రెడ్డివారిపల్లి గ్రామపంచాయతీ నందు అన్నదాత సుఖీభవ రెండో విడత డబ్బులు విడుదలై శుభ సందర్భంగా కిరణ్ కుమార్ నాయుడు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ పథకాల వివరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాజంపేట టిడిపి అధికార ప్రతినిధి సోంపల్లి కిరణ్ కుమార్ నాయుడు మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి రైతు కుటుంబానికి, ప్రతి రైతు కు అన్నదాత సుఖీభవ పథకం రైతులకు ఒక వరమని ప్రతి రైతుకు తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో మేలు జరుగుతుం దని తెలిపారు. ఈ కార్యక్ర మంలో గ్రామ అధ్యక్షులు రెడ్డయ్య నాయుడు,బూత్ కన్వీనర్ నాగరాజ, నాగార్జున, అగ్రికల్చర్ ఆఫీసర్ రాజేష్, వెటర్నరీ డాక్టర్ బాలగంగాధర్ తిలక్,గ్రామ విఆర్ఓ వెంకట నరసింహులు,రైతులు తదిత రులు పాల్గొన్నారు.



## వీఆర్వోపై రైతు దురుసు ప్రవర్తన

### - పోలీసులకు ఫిర్యాదు చేసిన తహసీల్దార్

బి.కొత్తకోట,మేజర్ న్యూస్: మండల తాసిల్దార్ కార్యాలయంలో బుధవారం బి.కొత్తకోట మండలం, దేగానిపల్లికి చెందిన పి.చౌడప్ప కుమారుడు ఆంజనేయ రెడ్డి అనే వ్యక్తి మద్యం మత్తులో తహసిల్దార్ కార్యాలయంలోకి ప్రవేశించి,పాశం వీధి వీఆర్వో అయినా రజనీకాంత్ పైకి ఘర్షణకు దిగాడు.అంతే కాకుండా అతని వద్ద ఉన్న ఆఫీస్ రికార్డులని బలవంతంగా తీసుకెళ్లి పోవడమే కాకుండా,అసభ్యకర పదజాలంతో దూషించి వారి విధులకు ఆటంకం కలిగించినాడని బి.కొత్తకోట తహసీల్దార్ బావాజాన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఆయన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ఆదర్శ పాఠశాలలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం




**బి.కొత్తకోట,మేజర్ న్యూస్:** మండలంలోని ఆదర్శ పాఠశాలలో రాజ్యాంగ దినోత్సవాన్ని బుధవారం ఘనంగా జరుపుకున్నారు.ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ లిష నందిని మాట్లాడుతూ 1949 నవంబర్ 26న భారత రాజ్యాంగ సభ భారత రాజ్యాంగాన్ని ఆమోదించిందని,అయితే రాజ్యాంగం పూర్తిగా 1950 జనవరి 26 నుండి అమలులోకి వచ్చింది.ఈరోజును మనం గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటాము,పౌరులలో రాజ్యాంగం విలువలను పెంపొందించడానికి భారత ప్రభుత్వం 2015 నవంబర్ 19న నవంబర్ 26ను రాజ్యాంగ దినోత్సవంగా జరుపుకోవాలని అధికారికంగా ప్రకటించింది. ఈరోజును దేశవ్యాప్తంగా పాఠశాలలో కళాశాలలో మరియు ప్రభుత్వ సంస్థల్లో రాజ్యాంగ ప్రాముఖ్యతపై అనేక కార్యక్రమాలు నిర్వహించి,ప్రతిజ్ఞ నిర్వహిస్తారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాసులు నాయక్,నాగ సాయిలీల,పద్మావతి,సునీత,కనిమయి,హనుమంత్ రెడ్డి,కుమారి, మాధవి ఉపాధ్యాయులు మరియు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## పారా లీగల్ వాలంటరీగా స్వచ్ఛందంగా ఫ్రీ సర్వీస్ చేసేవారికి ఇది సువర్ణ అవకాశం

**-మండల న్యాయ సేవా అధికార**

**పీలేరు మేజర్ న్యూస్:** రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ అమరావతి ఆదేశాల మేరకు, చిత్తూరు జిల్లా కోర్టు ఆదేశాల మేరకు మరియు చైర్మన్ మరియు 11 జిల్లా జడ్జి, పీలేరు ఆదేశాల మేరకు, పారా లీగల్ వాలంటరీగా స్వచ్ఛందంగా ఫ్రీ సర్వీస్ చేసేవారికి ఇది సువర్ణ అవకాశం. మండల న్యాయ సేవా అధికార సంస్థ, పీలేరు లో సభ్యులుగా ఎన్నుకోవడం జరుగుతుంది. ఎన్నుకున్న వారికి ట్రైనింగ్ ఇచ్చి తమ తమ మండల స్థాయిలో న్యాయ సేవ విలువల విస్తృతంగా ప్రజలలో తీసుకెళ్లడానికి తమ తమ వంతు, ఉచిత న్యాయ సహాయం, కోర్టు యొక్క విలువలు, ఏ ఇతర సమస్యలైనా పారా లీగల్ వాలంటరీ వారు స్వచ్ఛందంగా అనగా రిటైర్డ్ రిటైర్డ్ అయిన టీచర్స్, లా స్టూడెంట్స్, సోషల్ సర్వీస్ చేసేవారు, ఎన్జీవో, మొదలైన వారు పనిచేయుటకు ఇది మంచి అవకాశం అని తెలియజేశారు. బయోడేటా ఫామ్ తీసుకొని తమ తమ క్వాలిఫికేషన్ సంబంధించిన సర్టిఫికెట్స్, పాస్పోర్ట్ సైజ్ ఫోటో అనగా 27. 11.2025 తేదీన సాయంత్రం ఐదు గంటల లోపల పీలేరు జిల్లా కోర్టు నందు ఇవ్వవలసిందిగా తెలియజేస్తున్నాము.

## ఎమ్మెల్యే నల్లారి చొరవతో పీలేరు నియోజకవర్గ అభివృద్ధి

**-పీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి కాయకల్ప స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర అవార్డులు రావడం హర్షణీయం.**

**-ప్రభుత్వ వైద్యశాల సూపరెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్**

**-పీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి పది మంచాలతోపాటు బెడ్లు వితరణచేసిన టిడిపి శ్రేణులు**



**పీలేరు మేజర్ న్యూస్:** పీలేరు ప్రభుత్వ వైద్యశాలకు "కాయకల్ప" రాష్ట్ర అవార్డు, "స్వచ్ఛ ఆంధ్ర" స్వర్ణాంధ్ర కింద అన్నమయ్య జిల్లా అవార్డు రావడం హర్షినియమని తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి కోటపల్లి బాబురెడ్డి తెలిపారు. అన్నమయ్య జిల్లా పీలేరు పట్టణంలోని బుధవారం ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో రోగులకు పది మంచాల తో పాటు బెడ్లు, శానిటేషన్ చేసి పరిశుభ్రంగా ఉంచిన కార్మికులకు టిడిపి శ్రేణుల ఆధ్వర్యంలో వారికి బట్టలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ప్రభుత్వం తరఫున సహాయ సహకారాలు అందించడంతో పాటు కాయకల్ప, స్వర్ణాంధ్ర స్వచ్ఛ్ ఆంధ్ర రాష్ట్ర మరియు జిల్లా అవార్డులు రావడం సంతోషకరమని వారు హర్షం వ్యక్తం చేశారు. పీలేరు మండల అధ్యక్షులు వారణాసి శ్రీకాంత్ రెడ్డి, ఏం సి చైర్మన్ పురం రామమూర్తి, పీలేరు డిపో ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ కొత్తపల్లి శ్రీనాథ్ రెడ్డి, పీలేరు పట్టణ అధ్యక్షులు దలవాయి సురేష్ కుమార్ రెడ్డి, పంచాయతీ ఈవో బ్రహ్మానంద రెడ్డి, డా సరస్వతమ్మ, అలియాస్ కంచి సూరి, శ్రీ అంకాలమ్మ ఆలయ చైర్మన్ కోడి రామకృష్ణారెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి పసుపులేటి లక్ష్మీకర,ప్రముఖ నాయకులు పోలిశెట్టి సురేంద్ర, జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి కలప రవి. రచయిత, కవి అబ్దుల్ ఖాదర్, టిడిపి సీనియర్ నాయకులు జయచంద్రారెడ్డి అలియాస్ జయన్న, కోటపల్లి యువ నాయకులు గుర్రం నరేష్ కుమార్ రెడ్డి,దేవి రెడ్డి వెంకటరమణారెడ్డి, రైతు డైరెక్టర్ గోళ్ళ కిషోర్ నాయుడు, పీలేరు నియోజకవర్గ తెలుగు యువత అధికార ప్రతినిధి స్పోర్ట్స్ మల్లి, మైనార్టీ నాయకులు అతిక షఫీ, అత్తార్ చాంద్ బాషా, మహిళా నాయకురాలు రమాదేవి, బందార్లపల్లి సురేందర్ రెడ్డి, కే జి ఎన్ రెడ్డి భాష,నల్లారి రియాజ్, ఫైరోజ్ , సలీం టిడిపి మహిళా కార్యకర్త షమ, రెడ్డి ముని, చెన్నారెడ్డి కాలనీ హరి, రాజీవ్ నగర్ కాలనీ ఎర్ర శీను, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రహమతుల్లా, కోటపల్లి పురుషోత్తంరెడ్డి, భాస్కర్ రెడ్డి, ప్రభుత్వాసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం





**రైల్వే కోడూరు, మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ గోసాల దేవి మరియు రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ నల్ల కదిరి గల్ల శాంతయ్య ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవ శుభ సందర్భంగా కోడూరు పట్టణంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి వందనం అర్పించారు.ఈ కార్యక్రమంలో మాట్లాడిన నియోజకవర్గ ఇన్చార్జ్ గోసాల దేవి మరియు రాష్ట్ర నాయకుడు శాంతయ్య, భారతదేశ ప్రజలకు న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం మరియు సామరస్యాన్ని తెలియజేస్తూ రూపొందించిన భారత రాజ్యాంగం ఆమోదించిన రోజు ఇదే అని గుర్తు చేశారు. అనేక స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగా 1947 ఆగస్టు 15న స్వతంత్ర భారతదేశం అవతరించినప్పటికీ, రాజ్యాంగానికే ఆధునిక ప్రజాస్వామ్య చరిత్రలో విశిష్టమైన స్థానం ఉందని వారు పేర్కొన్నారు. కోట్లాది మంది ప్రజల ఆకాంక్షలను పూరించడం, అనేక మతాలు, తెగలు, ఆదివాసులు, దళితులు మరియు ఇతర అణగదొక్కబడిన వర్గాల వైవిధ్యంలో ఏకత్వాన్ని సాధించడం ఒక పెద్ద సవాలు అని, ఈ నేపథ్యంలోనే భారతీయ రాజ్యాంగ రచన క్లిష్టతరమైంది అని నాయకులు వివరించారు. ఈ గొప్ప కార్యాన్ని నిర్వహించడానికి భారతదేశ మొదటి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ నేతృత్వంలోని రాజ్యాంగ సభలో, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సారథ్యంలోని కమిటీ ఏర్పాటు చేయబడిందని వారు గుర్తు చేశారు.రాజ్యాంగ రూపకర్త డాక్టర్ అంబేద్కర్ కేవలం ప్రభుత్వ నిర్మాణానికి మాత్రమే కాకుండా, కోట్లాది పీడిత ప్రజల ఆశయాలు మరియు ఆకాంక్షలను ప్రతిబింబించేలా రాజ్యాంగాన్ని రూపొందించడానికి ఎంతగానో శ్రమించారని నాయకులు ప్రస్తావించారు. ఆయన కృషి ఫలితంగానే ప్రపంచంలోనే ఒక ప్రత్యేకమైన మరియు విలక్షణమైన రాజ్యాంగం రూపుదిద్దుకుందని, అందుకే ప్రపంచంలోని అనేక ఇతర రాజ్యాంగాలతో పోలిస్తే భారత రాజ్యాంగం ఉన్నతమైన విలువలను కలిగి ఉందని చెప్పవచ్చని అభిప్రాయపడ్డారు.రాజ్యాంగ సభ 1949 నవంబర్ 26న రాజ్యాంగాన్ని ఆమోదించి, 1950 జనవరి 26నుండి అమల్లోకి తెచ్చిన సంఘటనను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు పాల్గొన్నారు.

### భారత రాజ్యాంగ పరిరక్షణ మనందరి బాధ్యత

**పీలేరు, మేజర్ న్యూస్:** దేశ ప్రజల గుండెచప్పుడు భారత రాజ్యాంగం భారత రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత అని అందుకు ప్రతి ఒక్క భారతీయుడు కృషి చేయాలని మాల మహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణి కుమార్ ,భారతీయ అంబేద్కర్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలకుంట శ్రీనివాసులు పేర్కొన్నారు .వీరు నేడు పీలేరు పట్టణంలో భారత రాజ్యాంగ నిర్మాత "డాక్టర్" బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి 76వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. లిఅనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి పాలకుంట శ్రీనివాసులు, తుమ్మల ధరణి కుమార్ మాట్లాడుతూ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రూపొందించిన భారత రాజ్యాంగం 1949 నవంబర్ 26వ తేదీన ఆమోదించగా ,1950 జనవరి 26వ తేదీన భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిందని , డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తన ఆరోగ్యం క్షీణించిన ప్రాణాన్ని పణంగా పెట్టి 2 సంవత్సరాల 11నెలల 18 రోజులు ఎంతో శ్రమించి రాజ్యాంగాన్ని భారత దేశ ప్రజలకు అందించారని, అన్ని వర్గాల సంక్షేమ,అభ్యున్నతి, అభివృద్ధిని కాంక్షించి రాజ్యాంగ గ్రంధాన్ని రచించి భారత జాతికి అంకితం చేసి భారత రాజ్యాంగ నిర్మాతగా ప్రపంచ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిన మహోన్నత వ్యక్తి బాబా సాహెబ్ డాక్టర్ అంబేద్కర్ అని, భారతీయ జీవన గమనాన్ని ప్రతిబింబించే విలువైన సాధనమే మన రాజ్యాంగమని రాజ్యాంగ పరిరక్షణ మన అందరి బాధ్యత అని వీరు కొనియాడారు కావున కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ గారి జీవిత చరిత్రను విద్యార్థులకు పాఠ్యాంశంగా పొందుపరచాలని వీరు కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు.ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు కే. గట్టప్ప, జెట్టి మల్లికార్జున, గుండ్లూరు రవీంద్ర, కే .రాజమ్మ, ముల్లంగి గురవయ్య, పల్లెపోగు హరినాధ, సువర్ణ మల్లయ్య, రామ్మూర్తి, ఉప్పలపాటి గోవర్ధన్ రాజు, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# పీలేరు రెవెన్యూ డివిజన్ అభివృద్ధి దిశగా కొత్త ముందడుగు



**కేవి పల్లి మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లాలో పీలేరు ఇటీవల కొత్త రెవెన్యూ డివిజన్‌గా రూపుదిద్దుకోవడం ప్రజల అభివృద్ధి ఆశలకు నూతన దిశను చూపింది. పీలేరు మండలంతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు పరిపాలనా సేవలను మరింత చేరువ చేయడానికి ఈ నిర్ణయం దోహదం చేస్తుందనే నమ్మకం వ్యక్తమవుతోంది. పీలేరు రెవెన్యూ డివిజన్‌లో ప్రస్తుతం అందుబాటులో ఉన్న సౌకర్యాలు ప్రభుత్వ పరిపాలనా సౌకర్యాలు, తహశీల్దార్ కార్యాలయం,సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, పోలీస్ స్టేషన్ (సర్కిల్ స్థాయి),అగ్రికల్చర్, హార్టికల్చర్, మార్కెటింగ్ వంటి శాఖల కార్యాలయాలు, పంచాయతీ రాజ్, గ్రామీణ జలసంస్థల శాఖలు అలాగే ప్రభుత్వ జూనియర్ కాలేజ్, డిగ్రీ కాలేజ్,అనేక ప్రైవేట్ జూనియర్/డిగ్రీ కళాశాలలు,పాలిటెక్నిక్ కళాశాల, మోడల్ స్కూల్స్, గురుకులాలూ అందుబాటులో ఉన్నాయి. ఆరోగ్య వసతులు చూసినట్లైతే ఏరియా హాస్పిటల్/ప్రభుత్వాలు, ప్రైవేట్ హాస్పిటల్‌లు, డయగ్నస్టిక్ సెంటర్లు, అత్యవసర వైద్యానికి అంబులెన్స్ సేవలు అందుబాటలో ఉన్నాయి.వ్యవసాయ-ఆర్థిక రంగంలో గమనించినట్లైతే ప్రధానంగా మామిడి, టమోటా, పప్పులు, కూరగాయల ఉత్పత్తి,వ్యవసాయ మార్కెట్ యార్డు గిడ్డంగులు కొన్ని ప్రాంతాల్లో అందుబాటులో ఉన్నాయి. మరోవైపు, రవాణా, కమ్యూనికేషన్,పీలేరు రైల్వే స్టేషన్,బస్సు డిపో, రహదారి కనెక్టివిటీ, ఇంటర్నెట్, మొబైల్ కనెక్టివిటీ మంచి స్థాయిలో ఉన్నాయి. కానీ,ఇంకా అభివృద్ధి చేయవలసిన కీలక అంశాలు పూర్తి స్థాయి రెవెన్యూ డివిజన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్,డివిజనల్ కార్యాలయ సముదాయం ఆఫీసర్లకు వసతి గృహాలు,ప్రజలకు ఒకేచోట అన్నిశాఖల సేవలు అందించే ఇంటిగ్రేటెడ్ అడ్మినిస్ట్రేటివ్ కాంప్లెక్స్, అగ్రికల్చర్ హార్టికల్చర్ అభివృద్ధి, ఆధునిక కోల్డ్ స్టోరేజ్ యూనిట్లు,మామిడి, టమోటా రైతుల కోసం ప్రాసెసింగ్ యూనిట్లు,నీటి సదుపాయాల పెంపు, చెరువుల పునరుద్ధరణ. ఆరోగ్య రంగం బలోపేతం చేయడానికి ఏరియా హాస్పిటల్‌ను జిల్లా స్థాయి వైద్యసేవలతో అభివృద్ధి చేయడం, డయాలసిస్ సెంటర్, హార్ట్ కేర్, మెటర్నిటీ సేవలు,వైద్య నిపుణుల నియామకం. ఇంజినీరింగ్, అగ్రికల్చర్, హార్టికల్చర్ కాలేజీల ఏర్పాటు, స్కిల్డ్ ట్రైనింగ్ సెంటర్లు, ప్రభుత్వ డిగ్రీ కాలేజిలో కొత్త కోర్సులు. అలాగే పరిశ్రమల రంగం లో ఫుడ్ ప్రాసెసింగ్ పార్క్, చిన్న, సూక్ష్మ పరిశ్రమల క్లస్టర్లు, పారిశ్రామిక ప్రోత్సాహక కేంద్రం, చెత్త నిర్వహణ, డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి, స్థానిక దేవాలయాలు, ప్రకృతి ప్రదేశాల అభివృద్ధి, మొదలకు రంగాలపై అభివృద్ధికి దృష్టి సారించి పరిశ్రమల రంగాల్లో కొత్త అవకాశాలను సృష్టిస్తే పీలేరు పురోగతిలో ముందుండే కేంద్రంగా మారే అవకాశం ఉందని ప్రకృతి వ్యవసాయ నిపుణులు, జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బోధి షావలి అభిప్రాయపడ్డారు.

# అరటి రైతులు అధైర్య పడవద్దు

– డిసెంబర్ మూడో వారం నుండి ధరలు పెరిగే అవకాశం – జిల్లా ఉద్యాన అధికారి సుభాషిని



**పుల్లంపేట,మేజర్ న్యూస్ :** ప్రస్తుతం రాజంపేట డివిజన్ మండలాలు అయినా రాజంపేట ,రైల్వే కోడూరు, పుల్లంపేట, ఓబులవారిపల్లి మరియు చిట్వేలు మండలాలలో అరటిపంట ప్రధానంగా సాగులో ఉంది. ప్రస్తుతం రెండో పిలక (రటూన్ పంట) కోత దశలో ఉంది. దాదాపు 3,000 ఎకరాలలో రెండో పిలక డిసెంబర్ నుండి మార్చి వరకు కోతకు వచ్చే అవకాశం ఉంది. ప్రస్తుతం 300 నుండి 500 ఎకరాలలో పంట పది నుండి 15 రోజుల్లో కోతదశకు వస్తుంది. మిగతా పంట డిసెంబరు చివరివారం నుండి కోతకి వస్తాయి. డిసెంబర్ చివరి నాటికి ధరలు పెరిగే అవకాశం ఉందని జిల్లా ఉద్యాన అధికారి సుభాషిని తెలియజేశారు. బుధవారం రాజంపేట మండలంలోని వరదయ్య గారి పల్లి మరియు పుల్లంపేట మండలంలోని బావికాడపల్లి గ్రామాలను సందర్శించి రైతులతో అరటి ధరల గురించి చర్చించి, రైతులు అధైర్యం పడకూడదని తెలియజేయడం జరిగింది. ఇతర రాష్ట్రాల్లో మరి ముఖ్యంగా మహారాష్ట్రలో అరటి కోతలు చివరి దశకు చేరాయని, కావున ఇక మన ప్రాంతపు అరటికీ డిమాండ్ పెరిగి అధిక ధరలు లభిస్తాయని తెలియజేశారు. అంతేకాకుండా హార్టికల్చర్ కమిషనర్ ఆధ్వర్యంలో జరిగిన వీడియో కాన్ఫరెన్స్లో అరటిపంట ప్రధాన సాగుగా ఉన్న జిల్లాలైన కడప, అన్నమయ్య, అనంతపురం, నంద్యాల జిల్లా ఉద్యాన అధికారులు అరటిపంట ఎక్స్పోటర్స్‌తో చర్చలు జరిపి అరటికి సరైన ధర





లభించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో అలాగే అరటి తోటలను సందర్శించి కోత దశలో తీసుకోవాల్సిన చర్యలు గురించి తెలియజేశారు. అలాగే రైతులు గ్రూపుగా ఏర్పడి రైతు సంఘాలు ఏర్పాటు చేసుకొని డైరెక్ట్‌గా మార్కెటింగ్ చేసుకోవాలని తెలియజేశారు. అలాగే ఢిల్లీ వ్యాపారులతో సంప్రదింపులు జరుపుతున్నామని, మంచి ధరలకు కృషి చేస్తామని తెలియజేశారు. అలాగే రైతన్న మీకోసం కార్యక్రమంలో పాల్గొని ముఖ్యమంత్రి పంచ సూత్రాల సందేశాన్ని రైతులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజంపేట ఉద్యాన అధికారి సునీల్, రైల్వే కోడూరు ఉద్యాన అధికారి భాస్కర్, చిట్వేలు ఉద్యాన అధికారి లోకేష్, ఉద్యాన సహాయకులు విష్ణు రెడ్డి ప్రవీణ్ ఉద్యాన రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా బాలుర హాస్టల్ విద్యార్థులతో రాజ్యాంగ దినోత్సవం వేడుకలు




**చిట్వేలి, మేజర్‌న్యూస్ :** భారత దేశ ప్రజల విధానాలు మరియు జీవన స్థితిగతులుకు మరియు ప్రతి ఒక్కరికీ బాధ్యతాయుతమైన వ్యవస్థ కోసం అతి క్లిష్టమైన, సమ్మిళితమై పుస్తకాన్ని భారత రాజ్యాంగాన్ని రూపుదిద్దిన భారతరత్న దాదా సాహెబ్ డా భీమ్ రావ్ అంబేద్కర్‌కి నమస్సుమాంజలి చేస్తూ, అంబేద్కర్ , చిత్రపటానికి పూల మాలతో బుధవారం ,నివాళి తెలపడం జరిగింది, వసతి గృహ సంక్షేమ అధికారి ఎం. హరి ప్రసాద్, సుబ్బరాజు,సిబ్బంది,హాస్టల్‌విద్యార్థులు పాల్గొనడం జరిగింది.అనంతరము 2025-26 సంవత్సరానికిగాను విద్యార్థులుకు దుప్పట్లను శ్రీమతి యంవి సహాయ సాంఘీక సంక్షేమ అధికారి ఏ ఎస్ డబ్ల్యూ , కోడూరు వారి ఆధ్వర్యంలో హరి ప్రసాద్ సుబ్బారాజువిద్యా ర్థులుకు అందించటం జరిగినది.



# జపాన్‌లోని ఇచినోసేకి కళాశాలను సందర్శించిన మిట్స్ విద్యార్థులు బృందం

– ఆధునిక సాంకేతిక అంశాలపై అనుభవాత్మక శిక్షణ



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె సమీపంలోని (మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) మిట్స్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ నుండి డాక్టర్ వంశీ బండి నేతృత్వంలో బి.టెక్ చివరి సంవత్సరము చదువుతున్న 7 మంది విద్యార్థుల బృందం జపాన్‌లోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇచినోసేకి కళాశాలను జపాన్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఏజెన్సీ నిర్వహించిన సకురా సైన్స్ ఎక్స్చేంజ్ ప్రోగ్రాం - 2025లో పాల్గొన్నట్లు వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు.ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ డాక్టర్ వంశీ బండి నేతృత్వంలో సి.చెర్షితా రెడ్డి,కే.హేమ చరిత,అనికేత్ అరుణ్ సస్మాల్, ఏ.లోకేష్,కే.తేజ శ్రీ ,ఎస్.వైష్ణవి,ఎం.తేజేశ్వర్ రెడ్డి ఈ సందర్శనలో పాల్గొన్నారు.ఈ సందర్శనలో కృత్రిమ మేథస్సు, ఎలక్ట్రిక్ అటానమస్ వెహికల్స్ ఇంటర్నేషనల్ కో - క్రియేషన్ ప్రాజెక్ట్ ఆధారంగా రోబోటిక్స్,ఎలక్ట్రిక్ వాహనాలు,కంప్యూటర్ ఆర్కిటెక్చర్ ల్యాబ్ వంటి ఆధునిక సాంకేతిక అంశాలపై అనుభవాత్మక శిక్షణ పొందినట్లు ఆయన అన్నారు.విద్యార్థులు మురకోమి గ్రూప్ పరిశ్రమను సందర్శించి జపాన్ ఆటోమోటివ్ రంగంలో జరుగుతున్న పరిశోధనలు,తయారీ విధానా లను తెలుసుకున్నారు.ఇలాంటి కార్యక్రమాలు మిట్స్ మరియు ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన విశ్వవిద్యాలయాల మధ్య పెరుగుతున్న అంతర్జాతీయ సహకారాన్ని ప్రతిబింబిస్తుందని,నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇచినోసేకి కళాశాల ప్రెసిడెంట్ డాక్టర్ జన్య కొబయాషి నేతృత్వంలో జరిగిన అవగాహన ఒప్పందం చర్చలు ఈ సుసంపన్నమైనకార్యక్రమానికిపునాది వేశాయని, ఈ భాగస్వామ్యం విద్యార్థులకు విద్యా మరియు పరిశోధన అవకాశాలను మెరుగుపరచడం, అత్యాధునిక సాంకేతికతలు బహిర్గతం కావడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు.జపాన్ వెళ్లిన విద్యార్థులనుడాక్టర్‌వంశీబండిలను యూనివర్సిటీ ఫౌండర్ అండ్ ఛాన్సలర్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి,ప్రో - ఛాన్సలర్ ఎన్.ద్వారకానాథ్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల,వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి.యువరాజ్, ఇంటెర్నేషన్ రిలేషన్స్ డీన్ డాక్టర్ శ్రీమంత బసు,సీనియర్ మేనేజర్ ఇంటర్నేషనల్‌రిలేషన్స్ యు.విజయ లక్ష్మి,అధ్యాపక బృందంతదితరులు అభినందనలు తెలియజేశారు.



# సుబ్రహ్మణ్యం స్వామికి షష్టి పూజలు

**చిట్వేలి మేజర్‌న్యూస్ :** చిట్వేలి మండల కేంద్రంలోని పాత చిట్వేలి లో వెలసిన భద్రకాళీ సమేత వీరభద్ర స్వామి , ఆలయంలోసుబ్రహ్మణ్యం స్వామికి షష్టి పూజలు ఘనంగా నిర్వహించారు. ఆలయంలోనే ఉన్న నాగపడికలకు సుబ్రమణ్యం స్వామికి పాలాభిషేకం చేశా రు. ఈ కార్యక్రమాన్ని పాత చిట్వేలి వాస్తవ్యులు నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకులు మృత్యుంజయ స్వామి, షష్టి కార్యక్రమాలను ఆలయంలో నిర్వ హించి భక్తులకు దర్శన భాగ్యాన్ని ఏర్పాటు చేశారు. విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాల వినియోగాన్ని నిర్వహించారు.



# హాస్టల్ విద్యార్థులకు ఉలన్ దుప్పట్లు పంపిణీ



**మదనపల్లి రూరల్,మేజర్ న్యూస్ :** ఎస్సీ బాయ్స్ హాస్టల్ నందు 60 మంది విద్యార్థులకు బ్రిడ్జ్ ఇండియా సొసైటీ ఆధ్వర్యంలో ఉన్ని రగ్గులను పంపిణీ చేశారు.సొసైటీ కార్యదర్శి వి.సుధాకర్,గ్రామీణ బ్యాంక్ మేనేజర్ సౌజన్యంతో ఈ కార్యక్రమం చేపట్టారు.చల్లని వాతావరణం నేపథ్యంలో విద్యార్థుల అవసరాలను గుర్తించి సాయం అందించడంలో సుదీర్ఘంగా సహకరిస్తున్నందున సొసైటీ సభ్యులు సుధాకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో హాస్టల్ ఇన్‌చార్జ్‌రాంప్రసాద్,సీనియర్ అధికారిగంగిరెడ్డిసుధాకర్ కుటుంబ సభ్యులు, బ్రిడ్జ్ఇండియా సొసైటీ సభ్యులు సహదేవ (ఎల్.ఐ.సి),బీసీ రెడ్డి,రామలింగప్ప ,ఎర్రయ్య,సొసైటీప్రధాన కార్యదర్శి ఈ.మునివెంకటప్ప పాల్గొన్నారు.

# రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని వ్యాసరచన పోటీలు

– విజేతలకు బహుమతులు అందజేత



**వాల్మీకిపురం,మేజర్ న్యూస్ :** రాజ్యాంగ దినోత్సవమును పురస్కరించుకొని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బ్రిడ్జ్ ఇండియా సొసైటీ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన ఆరుగురు విద్యార్థులకు రూ.6,000 నగదు బహుమతులు అందజేశారు.ఈ బహుమతులను బ్రిడ్జ్ ఇండియా సొసైటీ చైర్మన్ ఈ.రాధాకృష్ణ (ఐపీఎస్) స్పాన్సర్ చేశారు.ఇందులో భాగంగా పాఠశాల విద్యార్థులతో భారత రాజ్యాంగ ప్రవేశిక (ప్రీయాంబుల్)ను శ్రద్ధగా చదివించారు.రాజ్యాంగ ఆవశ్యకత,పౌరుల బాధ్యతలపై ఉపాధ్యాయులు,విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.సుబ్బారెడ్డి,ఉపాధ్యాయ బృందం,బ్రిడ్జ్ ఇండియా సొసైటీ ప్రధాన కార్యదర్శి ఈ.ముని వెంకటప్ప,సభ్యులు రామలింగప్ప,సహదేవ తదితరులు హాజరయ్యారు.

# మంగంపేట బలిజపల్లి ఆర్ ఆర్ నాలుగో గ్రామంలో అయ్యప్ప పడిపూజ 44వ వార్షికోత్సవం

ఎమ్మెల్యే అరవ శ్రీధర్

**ఓబులవారిపల్లె మేజర్‌న్యూస్ :** రైల్వేకోడూరు నియోజకవర్గంలో ఓబులువారి పల్లి మండలం మంగంపేట బలిజపల్లి ఆర్ ఆర్ నాలుగో గ్రామంలో భక్తి శ్రద్ధలతో నిర్వహించిన 44వ అయ్యప్ప పడిపూజలో ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ విశేషంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామానికి చేరుకున్న అరవ శ్రీధర్ ని అయ్యప్ప మాలధారులు, గ్రామ పెద్దలు ఘనంగా స్వాగతించారు. పూజ అనంతరం భక్తులు ఎమ్మెల్యేకు శాలువా కప్పి, అయ్యప్ప స్వామివారి ప్రసాదాలు అందజేస్తూ ఆత్మీయతను వ్యక్తం చేశారు.ఈ పవిత్ర సందర్భంలో గ్రామస్తులతో ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మాట్లాడుతూభక్తి మనుషుల్ని దగ్గర చేస్తుంది. అయ్యప్ప స్వామివారిఆశీర్వాదాలుగ్రామం,ప్రజలందరికీశాంతి,సమృద్ధులు తీసుకురావాలనికోరుకుంటున్నాను అని తెలిపారు.ఈ కార్యక్రమంలో కూటమి నేతలు, గ్రామస్తులు, అయ్యప్ప మాలధారులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులలో నైపుణ్యాలను పెంపొందించండి

– ఆవిష్కరణల రూపకర్తలుగా విద్యార్థులను తీర్చిదిద్దండి – జిల్లా విద్యాశాఖ అధికారి సుబ్రహ్మణ్యం



**రాయచోటి టౌన్, మేజర్‌న్యూస్ :** విద్యార్థులలో నైపుణ్యాలనుపెంపొందింపజేసిఆవిష్కరణల రూపకర్తలుగా తీర్చిదిద్దాలని జిల్లా విద్యాశాఖ అధికారి సుబ్రహ్మణ్యం అటల్ పాఠశాలల ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. రాయచోటి పట్టణం మాసాపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ప్రారంభమైన ఆటలు టింకరింగ్ పాఠశాలల మూడు రోజుల శిక్షణా కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులలోని నైపుణ్యాలను పెంపొందింప చేయడానికి ఉద్దేశించి ఆటల్‌టింకరింగ్‌ల్యాబ్‌లను స్థాపించారని అన్నారు. ఈ ప్రయోగశాలలోని పరికరాలను సక్రమంగా ఉపయోగిస్తే విద్యా ర్థులలోనైపుణ్య అభివృద్ధి జరుగుతుందని అన్నారు. తద్వారా విద్యార్థులు విభిన్న ఆలోచనలను కలిగి ఉండి నూతన ఆవిష్కరణ లను రూపొందిస్తారని అన్నారు. రాష్ట్ర సమగ్రశిక్ష సహకారంతో అన్న మయ్య జిల్లాలోని 24 ప్రభుత్వ యాజమాన్య అటల్‌టింకరింగ్ పాఠశాలల ప్రధానో పాధ్యాయు లకు, ఇన్చార్జి టీచర్లకు మూడు రోజులపాటు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈశిక్షణలో ఉపాధ్యాయులకు అవగాహన కల్పించి వారి చేతనే ప్రాజెక్టులను రూపొందింప చేస్తారని అన్నారు. తర్వాతఉపాధ్యాయులుప్రయోగశాలలో విద్యార్థుల తోప్రాజెక్టులురూపొందింపచేస్తారని ఆయన తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి మార్లఓబుల్‌రెడ్డి,జిల్లా రిసోర్స్‌సభ్యులు వేణు గోపాల్‌రెడ్డి,సర్ఫుద్దీన్, హేమంత్, వెంకటే శ్వర్లు, మనోహర్,అజయ్,సాయి,అటల్‌పాఠశాలల ప్రధా నోపాధ్యాయులు,ఇన్చార్జిఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# వ్యక్తులు వ్యవస్థలు రాజ్యాంగ బద్ధంగా నడవాలి

**రాయచోటి రూరల్, మేజర్ న్యూస్:**రాయచోటి 26 నవంబరు 2025దేశ ప్రజలు అందరూ గౌరవంగాజీవించడానికివ్యక్తులు వ్యవస్థలు భారత రాజ్యాంగం ప్రకారం నడుచుకోవాల్సిన అవసరం ఉందనిభారత్ న్యాయవాదుల సంఘం అన్నమయ్య కడప ఉమ్మడి జిల్లాల కమిటీ పేర్కొన్నది. రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా బుధవారం సాయంత్రం భారత న్యాయవాదుల సంఘం కార్యాలయంలో న్యాయవాదుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఐఏఎల్ వర్కింగ్ ప్రెసిడెంట్ టి. ఈశ్వర్, రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్. ఆనంద్ కుమార్ మాట్లాడుతూ బ్రిటిష్ పాలన సమయంలో మన దేశానికి రాజ్యాంగం అవసరాన్ని గురించి మొట్టమొదట 1914లో గోపాలకృష్ణ గోకలే నొక్కి చెప్పారు. 1934 ఎం.ఎన్.రాయ్ మన దేశానికి రాజ్యాంగం యొక్క ఆవశ్యకతను తెలియజేశారని అన్నారు. 289 మంది రాజ్యాంగ పరిషత్ సభ్యులు




డ్రాఫ్టింగ్‌కమిటీ చైర్మన్‌గా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, భారత రాజ్యాంగాన్ని రచించడానికి రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులు సమయం పట్టిందని 1949 నవంబర్ 26 తేదీ నాటికి మన పార్లమెంట్ సభ ద్వారా ఆమోదం పొందిందని 1950 జనవరి 26 నుండి రాజ్యాంగం పూర్తిగా అమలులోనికి వచ్చిందని అన్నారు. రాజ్యాంగాన్ని అనుసరించివ్యక్తులుఇతరకార్య నిర్వాహక వ్యవస్థలు నడవక పోవడం వలననే దేశంలో ఈరోజు న్యాయవ్యవస్థ ఎదుట ఐదు కోట్ల కేసులు పెండింగులోఉండేపరిస్థితినెలకొన్నదని వారన్నారు. వ్యక్తులుగాని కార్యనిర్వాహక వ్యవస్థలు గాని రాజ్యాంగబద్ధంగానడవనిసందర్భాలలో ఏర్పడుతున్న వివాదాలే దేశంలో ఈరోజు 5 కోట్ల కేసులు న్యాయవ్యవస్థ ముందు పెండింగ్ ఉండడానికి కారణం అవుతుందని అన్నారు. న్యాయవ్యవస్థ ఈ వివాదాలనుపరిష్కరించిసరైనమార్గంలో పెట్టడానికి రాజ్యాంగం ప్రకారం ముందుకెళ్లడానికి చర్యలు తీసుకుంటుందని, మన న్యాయవ్యవస్థకు ఉన్న ఈ గొప్పతనం వలన నేటికీ ప్రజాస్వామ్య వ్యవస్థ మన దేశంలో మనుగడ కొనసాగిస్తున్నదని వారన్నారు. ఈ కార్యక్రమంలో భారత న్యాయవాదుల సంఘం సహాయ కార్యదర్శి ఖాదర్బాషా, డి నాగ ముని, హుమ యూన్, ఎం నాగేశ్వరరావు, వరలక్ష్మి, టీవీ రమణ, జగదీష్, ఎన్జీవో రెడ్స్ హరీష్, శివకుమార్, ఇర్షాద్, జగదీష్, నాగేంద్ర చింటూ ఇమ్మానియేల్ , థామస్ పాల్గొన్నారు.

# విశ్వంలో మెగా ఆటో లివ్ కంపెనీలో క్యాంపస్ డ్రైవ్

– ఉద్యోగాలకు 22 మంది విద్యార్థులకు ఎంపిక

**కురబలకోట,మేజర్‌న్యూస్ :** అంగళ్లు సమీపంలోనివిశ్వం ఇంజనీరింగ్ కళాశాలలో (బుధవారం) ఆటో లివ్ ఆధ్వర్యంలో క్యాంపస్ డ్రైవ్ నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణా రెడ్డి తెలిపారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణా రెడ్డిమాట్లాడుతూవిద్యార్థులు ప్రస్తుతం కార్పొరేటుకు ధీటుగా తమ సాఫ్ట్ స్కిల్స్ టెక్నికల్ స్కిల్స్ ను పెంచుకోవాలని, కళాశాలకు టాప్ కంపెనీలు వస్తాయని వాటికీ ధీటుగా ఇంటర్వ్యూలలో తమ నైపుణ్యలనుచక్కగా ఉపయోగించుకొని అధిక ప్యాకేజి స్థాయికి ఎదగాలని తెలిపారు.ఇంకా ఇలాంటి కంపెనీలు ఎన్నో వస్తాయని తెలిపారు. ప్లేసెమెంట్ ఆఫీసర్ జె.రవికుమార్ మాట్లాడుతూ పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా 22మందిని ఎంపిక చేశారని,అందులో ఈఈఈ డిపార్ట్మెంట్ నుండి 13 మరియు ఈసిఈ డిపార్ట్మెంట్ నుండి 9 మంది ఎంపికయ్యారని వీరికి అధిక ప్యాకేజీ 2.6 లక్షల వరకుఉంటుందని,ఎంపికైనవిద్యార్థులు సూపెర్వైజర్లుగా ఉంటారని తెలిపారు.విశ్వం గ్రూప్స్ చైర్మన్ ఎం.ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ కళాశాలలో గ్రామీణ స్థాయి నుండి వచ్చిన విద్యార్థులు ఇలాంటి ఉన్నతస్థాయిలో జరిగే ఉద్యోగ నియామకాలు ద్వారా విద్యార్థులు తమ జీవితాలకు పూల బాటలు వేసుకోవచ్చుని,విశ్వం కాలేజీలో క్యాంపస్ ఇంటర్వ్యూస్ ప్రతి సంవత్సరం జరుపుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణా రెడ్డి,ప్లేసెమెంట్ ఆఫీసర్ జె.రవి కుమార్,హెస్.ఓ.డీస్,డీన్స్,అధ్యాపకులు మరియు బి.టెక్ ఫైనల్ ఇయర్ విద్యార్థులు పాల్గొన్నారు.



# పౌరులలో రాజ్యాంగ విలువలను ప్రోత్సహించ డానికి'రాజ్యాంగ దినోత్సవం'



**రాజంపేట, మేజర్ న్యూస్:** పౌరులలో రాజ్యాంగ విలువలను ప్రోత్సహించ డానికి ప్రతి సంవత్సరం నవంబర్ 26న మన దేశంలో 'సంవిధాన్ దివస్' అని కూడా పిలువబడే రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపు కుంటారనీ ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు, సాంఘిక ఉపాధ్యాయులు మొలక ఓబులేసు అన్నారు. రాజంపేట మండలం కొత్త బోయినపల్లి పి.యం.శ్రీ ఎస్. జె ఎస్ ఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1949 నవంబర్ 26న, భారత రాజ్యాంగ సభ భారత రాజ్యాంగాన్ని ఆమోదించారని, ఇది 1950 జనవరి 26 నుండి అమల్లోకి వచ్చిందన్నారు.ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులతో ప్రార్ధనా సమయంలో రాజ్యాంగ పీఠికను చదివించారు. రాజ్యాంగదినోత్సవంకుసంబంధించి జిల్లా రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు రాష్ట్ర స్థాయి విద్యార్థుల అసెంబ్లీ లైవ్ టెలికాస్ట్‌ను వీక్షించేలా ఏర్పాట్లు చేసారు.అదేవిధంగా చిత్రలేఖనం పోటీలను ఎన్నికల పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియ, గెలిచిన అభ్యర్థుల ప్రకటన,మాక్ అసెంబ్లీ, నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలిచేల్ల గోపాల రావు, ఉపాధ్యాయులు పుత్త జనార్ధన్,పారా శ్రీరాములు, బి.శేషగిరి, ప్రభాకర్ రావు, ఎస్వీ రామరాజు,అనిల్ కుమార్, యన్.రాజయ్య, అమరావతి, సువర్ణ సుందరి, మధురవాణి, దార్ల శ్రీనివాసులు ఆచారి, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



## రాజ్యాంగ రక్షణకు, ప్రజాస్వామ్య పరిరక్షణకు కృషి చేయాలి



**పెనగలూరు, మేజర్‌న్యూస్ :** రాజ్యాంగ దినోత్సవం వేడుకలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చక్రంపేట నందు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గారి చిత్రపటానికిపూలమాల వేసి నివాళులర్పించి కీర్తించడం జరిగింది. రాజ్యాంగ పీఠికను విద్యార్థులు, ఉపాధ్యాయులు పఠించడం జరిగింది.మాక్ అసెంబ్లీ, సెమినార్ నిర్వహించడం జరిగింది. వ్యాస రచన, క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులుఅందించడంజరిగింది.సాంఘిక శాస్త్ర ఉపాధ్యా యులు కె. సుదర్శన్‌విద్యార్థులతో పలు కార్యక్రమాలు చైతన్య పూరితంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు హరి ప్రసాద్, మహేంద్ర, ప్రసాద్, శివ నరసింహులు, శ్రీవాణి, శ్రీదేవి, షభాన తదితరులు పాల్గొన్నారు.

## మానవాళి మనుగడకు మొక్కల జీవనాధారం

మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలి

**రాయచోటి టౌన్, మేజర్‌న్యూస్:** వాతావరణ కాలుష్యంతో మానవ మనుగడ ప్రశ్నార్థకంగా మారుతున్న తరుణంలో మొక్కలు విరివిగా పెంచడమే ఆధారమని, ప్రతి ఒక్కరూ మొక్కలను విరివిగా నాటి వాటిని సంరక్షించాలని ప్రభుత్వ ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ లక్ష్మీప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం నాడు ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణంలో అభివృద్ధి కమిటీ సభ్యులు, వైద్యులు సిబ్బందితో కలిసి మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ప్రాంగణంలో సుమారు 30 మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ లక్ష్మి ప్రసాద్ మాటాడుతూ కాలుష్య నివారణ చెందాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటితే కాలుష్యాన్ని దూరం చేయడంతో పాటు వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి డాక్టర్ కోటేశ్వరి, డాక్టర్ శివ, స్టాఫ్ నర్సులు,సిబ్బంది తో పాటు అభివృద్ధి కమిటీ సభ్యులు మహమ్మద్, లక్ష్మీదేవి,బుజ్జిబాబు లతో కలిసి సూపరిటెండెంట్ అభివృద్ధి కమిటీ సభ్యులు, లయన్స్ క్లబ్ రీజినల్ చైర్మన్ మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.



## స్వేచ్ఛ న్యాయం సౌభ్రాతృత్వాలను రూపొందించినదే భారత రాజ్యాంగం

**సంబేపల్లి మేజర్ న్యూస్ :** స్వేచ్ఛ న్యాయం సమానత్వం సౌభ్రాతృత్వాలను అందిస్తూ రూపొందించబడినది భారత రాజ్యాంగం అని ఎంపీడీవో వెంకటసుబ్బారెడ్డి తెలిపారు. బుధవారం సర్వేపల్లి ఎంపీడీవో కార్యాలయం సభా భవనంలో 76వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ భారత రాజ్యాంగం 1949 నవంబర్ 26న భారత్ రత్న డా బిఆర్ అంబేద్కర్ అద్యక్షతన జాతికి అందించి ఆమోదించడం జరిగిందన్నారు. రాజ్యాంగం లోని పీఠికను ప్రతి ఒక్కరు చదివి అర్థం చేసుకోవాలని యువత ప్రజాస్వామ్యంలో పాల్గొనడానికి రాజ్యాంగాన్ని చదివి మనన చేసుకోవాలని సూచించారు . రాజ్యాంగం లోని ప్రతి పదానికి ఒక అర్థం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో సునీల్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఖలీముల్లా బేగం, ఏపీఓ రెడ్డి జవహర్, ఉపాధి హామీ సిబ్బంది ,మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ రహదారిపై ఘోర రోడ్డుప్రమాదం

– కారును ఢీకొన్న కంటైనర్ : ఇద్దరు దుర్మరణం – రెండు కుటుంబాలలో నెలకొన్న విషాదఛాయలు



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** చెన్నై – ముంబై జాతీయ రహదారిపై బుధవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు దుర్మరణం చెందారు. దీంతో రెండు కుటుంబాల్లో విషాదఛాయలు అలముకు న్నాయి. ములకలచెరువు పోలీసులు తెలిపిన వివరాల మేరకు. మదనపల్లె పట్టణం,సప్తగిరి నగరులో నివాసముంటున్న రిటైర్డ్ ఆర్టీసీ కండక్టర్ వెంకటరమణ (65) నీరుగట్టువారిపల్లిలో నివాస ముంటున్న రాజశేఖర్ లు దగ్గరి బంధువులు. అనంతపురం మండలం,సాపిరెడ్డివారిపల్లిలో జరుగుతున్న బంధువుల వివాహానికి వెంకటరమణ, రాజశేఖర్లు మంగళవారం రాత్రి మారుతి స్విఫ్ట్ కారులో బయలుదేరి వెళ్లారు. బుధవారం ఉదయం వివాహమనంతరం తిరిగి అదే కారులో స్వగ్రామానికి బయలుదేరారు. మార్గమధ్యలోని వేపూరి కోట,బురకాయలకోట మధ్యలో వీరి కారును అనంతపురం వైపు వెళుతున్న కంటైనర్ ఢీకొంది. ఈ ప్రమాదంలో కారు నుజ్జునుజ్జు కాగా అందులో ఉన్న వెంకటరమణ,రాజశేఖర్లు సంఘటనా స్థలంలోని దుర్మరణం పాలయ్యారు. సమాచారం అందుకున్న ములకలచెరువు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం మదనపల్లె ప్రభుత్వఆసుపత్రికితరలించారు. కాగా రిటైర్డ్ కండక్టర్ వెంకటరమణకు భార్య ఇందిరమ్మ,కుమారుడునవీన్‌కుమార్,హరితలుఉన్నారు. మరో మృతుడురాజశేఖరకు భార్య రాధిక,కుమార్తె వైష్ణవి (10వ తరగతి),కుమారుడు కార్తీక్ (ఇంటర్మీడియట్)లు ఉన్నారు. రెండు కుటుంబాల్లో అలముకున్న విషాదం : రోడ్డు ప్రమాదంలో దుర్మరణం పాలైన వెంకటరమణ,రాజశేఖర్ కుటుంబాల్లో విషాదం నెలకొంది. తమ కుటుంబ పెద్దలు రోడ్డు ప్రమాదంలోమృతి చెందారని వార్త తెలియగానే కుటుంబ సభ్యులు,బంధువులు పెద్ద ఎత్తున ప్రభుత్వ ఆసుపత్రిచేరుకొనికన్నీటి పర్యంతమ య్యారు. వీరిని ఓదార్చడం ఎవరి తరం కాలేదు. దేవుడా ఎందుకు మాకుఇంతఅన్యాయంచేశావంటూ గుండెలవిసేలా బోరున విలపించారు. ములకలచెరువు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం..

**ములకలచెరువు, మేజర్ న్యూస్ :** ములకలచెరువులో మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాన్ని కాలేజీ నుండి జాతీయ రహదారి మీదగా మూడు రోడ్ల కూడలి వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం మానవహారం ఏర్పాటు చేశారు. అంబేద్కర్ చిత్రపటానికి పూల మాల వేసి పూజలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు రాజ్యాంగం గురించి రాజ్యాంగం రచించిన అంబేద్కర్ గురించి ప్రిన్సిపల్ ప్రభాకర్ తెలియజేశారు. అదేవిధంగా తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ ప్రదీప్ కుమార్, ఎంపీడీవో హరి నారాయణ, ఎంఈఓ కార్యాలయంలో వెంకటరమలు రాజ్యాంగం దినోత్సవం సందర్భంగా



అంబేద్కర్ కు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల అధ్యాపకులు కృష్ణప్ప, శివరామయ్య, జయచంద్ర రెడ్డి, నోములమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మదనపల్లె జిల్లాపై మాట నిలుపుకున్న కూటమి ప్రభుత్వం

– శ్రీరామ్ చినబాబు ఆధ్వర్యంలో అంబరాన్నంటిన సంబరాలు – పెద్దఎత్తున తరలివచ్చిన కూటమి పార్టీల నాయకులు,కార్యకర్తలు

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** ఎన్నో సంవత్సరాలుగా మదనపల్లి జిల్లా కావాలని ఎదురుచూస్తున్న మదనపల్లి నియోజకవర్గ ప్రజల కల సాకారమైన తరుణంలో బుధవారం మదనపల్లి పట్టణం ఎన్టీఆర్ సర్కిల్ నందు తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు ఆధ్వర్యంలో సంబరాలు అంబరాన్నంటాయి. కూటమి ప్రభుత్వానికి,ప్రధాని నరేంద్ర మోడీ,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,మంత్రి నారా లోకేష్ బాబులకి ధన్యవాదాలు తెలుపుతూ వారి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈకార్యక్రమంలోబిజెపిసీనియర్ నాయకులు చల్లపల్లి నరసింహారెడ్డి,సీడ్ మల్లికార్జున నాయుడు,



యల్లంపల్లి ప్రశాంత్,బండి ఆనంద్,టి. వెంకటరమణారెడ్డి,రాజంపేటప్రధానకార్యదర్శి దొరస్వామి నాయుడు గారు,పఠాన్ ఖాదర్ ఖాన్,మహబూబ్ ఖాన్,చీకలబైలు సర్పంచ్ ప్రభాకర,బండి అమర, జనసేన నాయకులు దారం అనిత,శివాలయం డైరెక్టర్లు మల్లికా,పసుపులేటి వరప్రసాద్,జెసి రెడ్డెప్ప,నియోజకవర్గ వివిధ హోదాల్లో ఉన్న కూటమి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగాపలువురుమాట్లాడుతూఎన్నో దశాబ్దాలుగా ఇక్కడి ప్రజల చిరకాల ఆకాంక్ష అయిన మదనపల్లి జిల్లాను కూటమి ప్రభుత్వం నెరవేర్చిందన్నారు. గత వైసిపి ప్రభుత్వం మదనపల్లి జిల్లాను ఏర్పాటు చేయకుండా ఇక్కడ ప్రజలను మోసం చేసిందన్నారు. అయితే ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు మదనపల్లి జిల్లాను ఏర్పాటు చేసి మాట నిలబెట్టుకున్నదని కొనియాడారు. మదనపల్లిజిల్లాసాధనకు సహకరించిన ప్రతి ఒక్కరికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

# రైల్వే కోడూరులో రాజ్యాంగ 76వ దినోత్సవ వేడుకలు

జిల్లా యూత్ సెక్రెటరీ డమ్ము రఘు

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** రైల్వేకోడూరులోరాజ్యాంగదినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా యూత్ సెక్రటరీ డమ్ము రఘు మాట్లాడుతూ నేటికీ మన భారతదేశ రాజ్యాంగం పవిత్ర గ్రంథం వచ్చి 76 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా రఘుతో పాటు అంబేద్కర్ వారసులు అందరూ కలిసి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. రైల్వేకోడూరు దళిత నాయకులు, ఎస్సీ సామాజిక వర్గానికి కాకుండా పీడత అణగారిన వర్గాలకి బీసీ ఎస్టీ మైనార్టీలకు మన పవిత్ర గ్రంథంలో రిజర్వేషన్ కల్పించిన పితామహుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు కృతజ్ఞతలు తెలుపుతూ ఆయన విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలవేసి కృతజ్ఞతలు తెలిపిన అంబేద్కర్ వారసులు. అదేవిధంగా భారతదేశంలో రాజ్యాంగ దినోత్సవాన్ని మొదటగా లా డేగా జరుపు కుంటారని రఘు అన్నారు. రాజ్యాంగ రూపకల్పనలో కీలక పాత్ర పోషించిన భీమ్ రావు అంబేద్కర్ యొక్క కృషిని ప్రదర్శించడానికి భారత ప్రభుత్వం నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవంగా 2015లో ప్రకటించడంతో రాజ్యాంగ దినోత్సవం జరుపుకోవడం ప్రాముఖ్యతను సంతరించుకొన్నదని ఆయన అన్నారు. భారతదేశం యొక్క రాజ్యాంగాన్ని ఆమోదించినజ్ఞాపకార్థం దేశం యొక్క ప్రజాస్వామ్య విలువలు న్యాయం సమానత్వం స్వేచ్ఛను గుర్తు చేసుకోవడం డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్ వంటి రాజ్యాంగ రూపు శిల్పల సహకారాన్ని గుర్తించడం నవంబర్ 26న 1949 భారత రాజ్యాంగ సభ రాజ్యాంగాన్ని ఆమోదించినందుకు ఈ దినం



జరుపుకుంటారని,1950జనవరి26న ఇది అమలు లోకి వచ్చిందని యూత్ సెక్రటరీ డమ్ము రఘు తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా యూత్ సెక్రెటరీ డమ్మురఘుతోపాటు దళిత నాయకులు పండుగోల మణి ,గని ఎంపీటీసీ, కొరుముట్ల శేఖర్, తుమ్మల సురేష్, మత్తయ్య, డివి రమణ , దామర్ల సిద్దయ్య, రంగనాథ మాదిగ జర్నలిస్ట్, దళిత యువ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 30 లోపు టెన్త్ పరీక్ష ఫీజు చెల్లించాలి

జిల్లా విద్యాశాఖ అధికారి సుబ్రహ్మణ్యం



**రాయచోటి రూరల్, మేజర్‌న్యూస్ :** జిల్లాలోని ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులు అందరూ ఈ నెల 30వ తేదీ లోపు పరీక్ష ఫీజు చెల్లించాలని జిల్లా విద్యాశాఖ అధికారి కే సుబ్రమణ్యం తెలియ జేశారు. పరీక్షఫీజు చెల్లించే సమయంలో విద్యార్థి తనకు సంబంధించిన పుట్టిన తేదీ ,ఇంటి పేరు, తల్లిదండ్రుల పేర్లు తదితర వివరాలన్నీ స్పష్టంగా చెక్ చేసుకుని ఫీజు చెల్లించాలన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు అపార్ ఐడి పూర్తికాని విద్యార్థుల తల్లిదండ్రులను పాఠశాల పిలిపించుకొని విద్యార్థి యొక్క ఆధార్ కార్డు మరియు అడ్మిషన్ రిజిస్టర్ ను పరిశీలించి వారికి ఏ వివరములు కావలెను తెలుసుకొని ఒక అఫిడవిట్ వాళ్ల ద్వారా తీసుకొని ఆ వివరాలను నమోదు చేయవలెను. కొంతమంది విద్యార్థులు పాఠశాలకు అసలు హాజరు కాకపోవడం వల్ల వారి పుట్టుమచ్చలు గాని ఫోటోలు కానీ సేకరించలేని పక్షంలో కనీసం వాళ్ళ తల్లిదండ్రులను సంప్రదించి వారి స్థితిగతులు తెలుసుకొని పాఠశాలకు రాలేని పక్షంలో వారి దగ్గర ఒక లెటర్ తీసుకొని 30వ తారీఖు వరకు రాని యెడల తదుపరి వారిని డ్రాప్ బాక్స్ నందు చేర్చవలెను. ప్రధానోపాధ్యాయులు చివరి తేదీ వరకు చూడకుండా వీలైనంత త్వరగా విద్యార్థుల యొక్క వివరాలను సబ్మిట్ చేయవలసిందిగా తెలిపారు.


# భారత రాజ్యాంగం వలన ప్రతి పౌరుడు స్వేచ్ఛగా జీవించగలుగుతున్నాడు



**ఒంటిమిట్ట,మేజర్‌న్యూస్ :** ఒంటిమిట్ట మండలం. భారతదేశ ప్రజలందరికీ న్యాయం,స్వేచ్ఛ, సమానత్వం,సౌభ్రాతృత్వాలను అందిస్తూ రూపొందించబడిన మన భారత రాజ్యాంగం 1949 నవంబర్ 26న భారత్ రత్న డా బిఆర్ అంబేద్కర్ అద్యక్షతన జాతికి అందించి ఆమోదించబడిన వేళ ఒంటిమిట్ట గ్రామపంచాయతీ నందు భారత రాజ్యాంగ నిర్మాత బి.ఆర్ అంభేద్కర్ చిత్ర పటానికి పూల వేయడం జరిగింది. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుధాకర్ మాట్లాడుతూ. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాం ప్రకారం నడుస్తుందని డాక్టర్ అంబేద్కర్‌కు 1949 నవంబర్ 26న భారతరత్న ప్రధానం చేసి గౌరవించారని అన్నారు. ఈకార్యక్రమంలోఎంపీడీఓసుజాతమ్మ, హెడ్ కానిస్టేబుల్ సుబ్బరాజు పంచాయతీకార్యదర్శిసుధాకర్,సచివాలయంకార్యాలయసిబ్బంది పాల్గొన్నారు.

# మదనపల్లి జిల్లాగా ప్రకటించడంపై నాయకుల హర్షం

**కలికిరి మేజర్ న్యూస్:** మదనపల్లి ని జిల్లాగా, పీలేరును రెవెన్యూ డివిజన్ గా ప్రభుత్వం ప్రకటించడం పై కలికిరి సింగిల్ విండో కార్యాలయం వద్ద టీడీపీ మండలఅధ్యక్షుడుకేఎస్‌షాబుద్దీన్,మార్కెట్‌యార్డ్ చైర్మన్ మాలతి ఆధ్వర్యంలో కేకును కట్ చేసి, బాణా సంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన సింగిల్ విండో చైర్మన్ నల్లారి చంద్ర కుమార్ రెడ్డి, మాజీసర్పంచ్‌నల్లారిలక్ష్మీకర్‌రెడ్డి,రెడ్డివారి యోగేష్ రెడ్డి, కేకును నాయకులకు, కార్యకర్తలకు పంపిణీ చేశారు. మదనపల్లి జిల్లా సాధన కోసం, పీలేరురెవెన్యూ డివిజన్ కోసం నిరంతరం కృషి చేసిన ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డికి, ముఖ్యమంత్రి చంద్రబాబుకు, మంత్రి నారా లోకేష్ కు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మార్కెట్ యార్డ్ డైరెక్టర్ శ్రీనివాస్ వర్మ, ఆస్పత్రి డైరెక్టర్ మహమ్మద్ అస్లాం, మాజీ ఎంపీపీ నాగభూషణం రెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటరమణ రెడ్డి, మాజీ మండలాధ్యక్షులు నిజాం,క్లస్టర్ ఇంచార్జ్ రమేష్‌బాబు,సిబ్బాలదినకర్ గౌడ్, మునావర్, జ్ఞాన,తదితరులు పాల్గొన్నారు.



# రాజ్యాంగ విలువలను పెంపొందించుకోవాలి



### అన్నమయ్య జిల్లా ఉప విద్యాశాఖ అధికారి నాగయ్య

**రాయచోటి, మేజర్‌న్యూస్ :** సంవిధాన్ దివస్ (రాజ్యాంగ దినోత్సవం) పురస్కరించుకొని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల రాయచోటిలో ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఉదయం విద్యార్థులందరికీ రాష్ట్ర శాసనసభలో జరిగిన మాక్ అసెంబ్లీని ప్రత్యక్ష ప్రసారం చూపించడం జరిగింది. మధ్యాహ్నం ముఖ్య అతిథి అయినా జిల్లా ఉప విద్యాశాఖ అధికారి నాగయ్య విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ స్వాతంత్రానంతరం దేశాన్ని ప్రగతి పతంలో నడిపించడానికి రాజ్యాంగ నిర్మాతలు చేసిన కృషి వల్లనే మన దేశం ఎన్ని మతాలు ఎన్ని కులాలు ఉన్నా శాంతియుతంగా ఉండడానికి రాజ్యాంగం ఎంతో ఉపయోగపడిందని విద్యార్థులందరూ రాజ్యాంగంలో తయారుచేసిన చట్టాలను గౌరవిం చాలని గొప్ప వ్యక్తులుగా కావాలని ఉపదేశించారు. వ్యాసరచన పోటీలు వక్తృత్వ పోటీలు చిత్రలేఖనం పోటీలలో విజేతలైన విద్యార్థులకు ఉప విద్యాశాఖ అధికారి ద్వారా బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. రాజ్యాంగ సభ అధ్యక్షుడు డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్ యొక్క జీవిత చరిత్రను చదివి మీరుప్రేరణ పొందాలి అని విద్యార్థులను ఉద్దేశించి ప్రధానోపాధ్యాయురాలు సైరాబాను ఉపదేశించారు. దేశంసురక్షితంగాసుభిక్షంగా సౌభ్రాతృత్వంగా సమానత్వంగా ఉండడానికి రాజ్యాంగ నిర్మాతలు చాలా కృషి చేశారు ఈ కృషి ని విద్యార్థులందరూ స్ఫూర్తిగా తీసుకోవాలని సాంఘిక ఉపాధ్యాయురాలు రాజలక్ష్మి, విలువలతో మంచి వ్యవహారంతో సమాజ సేవ చేసే దృక్పథాన్ని పెంపొందించుకోవాలని సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయురాలు మధుమతి ఉద్భోదించింది అలాగే విద్యార్థులు భవిష్యత్తులో రాజ్యాంగం ఏర్పాటు చేసిన చట్టాలను గౌరవిస్తూ దేశం పట్ల బాధ్యతగా ఉండాలని సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయురాలు భాగ్యలక్ష్మి మాట్లాడారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యొక్క ఆశయాలను విద్యార్థులు నెరవేర్చాలని గణిత శాస్త్ర ఉపాధ్యాయుడు హరిబాబు విద్యార్థులను ఉద్దేశించి చెప్పారు.

# ఘనంగా ఆమ్ ఆద్మీ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### - కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్న పార్టీ శ్రేణులు - హాజరైన జిల్లా ఇంచార్జి శశికుమార్ చౌదరి - మదనపల్లి నియోజకవర్గం కన్వీనర్ సయ్యద్ రహీమ్

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** ఆమ్ ఆద్మీ పార్టీ 2012 నవంబర్ 26న సామాజిక కార్యకర్త అరవింద్ కేజ్రీవాల్ చేత స్థాపించబడిందని మదనపల్లి నియోజకవర్గం కన్వీనర్ సయ్యద్ రహీమ్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక జిల్లా సర్వజన బోధన ఆసుపత్రి ఎదుట పార్టీ ఆవిర్భావ వేడుకలు జిల్లా ఇంచార్జి శశి కుమార్ చౌదరితో కలిసి ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా కేక్ కట్ చేసి అందరికి పంచి పెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవంబర్ 26న భారత రాజ్యాంగం ఆవిర్భవించిన రోజునే ఢిల్లీలో ఆమ్ ఆద్మీ పార్టీ ఆవిర్భవించడం,దేశంలోనే చారిత్రక మార్పుకు శ్రీకారం చుట్టిందన్నారు. విద్యా,వైద్యం




పేద మద్య తరగతి ప్రజల్లో వెలు గులు నింపుతూ ప్రజా సమస్యలపై ప్రజాధనాన్ని ఖర్చు చేసి ప్రజాస్వామ్య పాలన అందిస్తున్న ఏకైక ప్రభుత్వం ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వం అన్నారు. అవినీతికి వ్యతిరేకంగా,జనలోక్ పాల్ బిల్లు కోసం పుట్టిన పార్టీ అని గుర్తు చేశారు. 2013 ఢిల్లీ శాసనసభ ఎన్నికలలో పార్టీ మొత్తం 70 సీట్లలో 28 సీట్లు సాధించి రెండవ అతిపెద్ద పార్టీగా అవతరించిందన్నారు. 2015 ఢిల్లీ శాసనసభ ఎన్నికలలో కనీవిని ఎరుగని రీతిలో అరవింద్ కేజ్రీవాల్ నేతృత్వంలో మొత్తం 70 శాసనసభ స్థానాల్లో 67 సీట్లను సాధించి తిరిగి అధికారంలోకి వచ్చిందన్నారు. ఆమ్ ఆద్మీ పార్టీని ఎపిలో కూడా బలోపేతం చేయడంతోపాటు ప్రజల్లోకి పార్టీని తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎపి ఎరుకుల డెవలప్మెంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పూజారి రెడ్డి శేఖర్,వర్కింగ్ ప్రెసిడెంట్ పోలా వెంకటరమణలు ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు.

# అన్నమాచార్య యూనివర్సిటీలో భారత రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహణ



**రాజంపేట, మేజర్‌న్యూస్ :** భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని అన్నమాచార్య యూనివర్సిటీలో విద్యార్థులు, అధ్యాపకుల సమక్షంలో ప్రతిష్టాత్మకంగా కార్యక్రమం నిర్వహించారు. రాజ్యాంగ పరిరక్షణ, ప్రజాస్వామ్య విలువల ప్రాధాన్యత, మరియు పౌర హక్కుల అవగాహన పెంపొందించడాన్ని లక్ష్యంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. విద్యార్థులచేత రాజ్యాంగ ప్రతిజ్ఞ స్వీకారం నిర్వహించబడగా, కార్యక్రమాన్ని సమన్వయం చేసిన డాక్టర్ బి. శ్రీనివాసులు ఈ దినోత్సవం యువతలో చైతన్యం పెంపొందించే వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. ముఖ్య అతిథిగా హాజరైనడాక్టర్ ఎస్.ఎం.వి. నారాయణ, ప్రిన్సిపల్, ఏఐటీఎస్ రాజంపేట విద్యార్థులతో మాట్లాడుతూ భారత రాజ్యాంగం రూపుదిద్దుకున్న చారిత్రక నేపథ్యం, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సహా తయారీ కమిటీకృషి,రాజ్యాంగంలోపొందుపరిచిన ప్రజాస్వామ్య విలువలను సవివరంగా వివరించారు. రాజ్యాంగం అందించిన హక్కులు –బాధ్యతలు దేశ అభివృద్ధికి ఎంత అవసరమో ఉదాహరణలతో తెలియజేశారు. యువత రాజ్యాంగాన్ని అర్థం చేసుకునిసమాజనిర్మాణంలోబాధ్యతగా పాల్గొనాలని ఆయన సూచించారు. అదేవిధంగా డాక్టర్ కె. ప్రసాద్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగం నుండి ప్రత్యేక ఉపన్యాసం ఇచ్చి





భారత పౌరుల మూలభూత హక్కులు, విధులు రాజ్యాంగంలోనిన్యాయపరమైన విలువలను విద్యార్థులకు స్పష్టంగా వివరించారు. ఈ సందర్భంగా రాజ్యాంగ దినోత్సవం సంద ర్భంగా నిర్వహించిన వ్యాసరచనా పోటీలో సిఎస్సి విద్యార్థిని పీ. రుచిత మొదటిబహుమతి, సిఎస్సి (ఏఐఎంఎల్) విద్యార్థిని పీ. హిమశ్రీ వల్లి రెండో బహుమతి గెలుచుకున్నారు. ఈ బహుమతులను అన్నమాచార్య యూనివర్సిటీవైస్–చాన్సలర్‌డాక్టర్ ఈ. సాయిబాబ రెడ్డి స్వయంగా అందజేసి విద్యార్థులను అభినందించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన నిర్వాహకులకు అతిథులు ప్రశంసలు తెలిపారు.

# రైతులని ఆదుకోవడమే కూటమి పార్టీ ప్రధాన లక్ష్యం

### పీలేరు ఏఎంసీ చైర్మన్ పురం రామమూర్తి, జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి కలప రవి.

**పీలేరు, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మరియు పీలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆదేశం ప్రకారం "రైతన్న మీకోసం" అనే కార్యక్రమం బోడుమల్లు వారిపల్లి పంచాయతీ లబ్ధిదారులు,రైతులతో పీలేరు రైతు మార్కెట్ యార్డ్ చైర్మన్ పురము రామ్మూర్తి, జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి కలప రవి ఏఎంసి



డైరెక్టర్ లు గోళ్ళ కిషోర్ నాయుడు, రహంతుల్లా మరియు సచివాలయం సిబ్బంది రైతులు పాల్గొని రాష్ట్ర ప్రభుత్వం సూపర్ సిక్స్ లు భాగంగా ప్రజల పక్షపాతి అయిన ఈ ప్రభుత్వం ప్రజల కోసం నిరంతరం కృషి చేసి ప్రభుత్వమని రైతులకు వివరించడం జరిగింది. రైతులకు ఎలాంటి కష్టం వచ్చినా పీలేరు నియోజకవర్గించే మన మన ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ప్రతి నిత్యము ప్రజల సమస్యలను పరిష్కరిం చటానికి ముందు ఉంటాడని తెలియజేయడం జరిగింది. ఇందులో గ్రామ సచివాలయం సిబ్బంది , రైతులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# రైతన్న మీకోసం కార్యక్రమాల్లో పాల్గొన సబ్ కలెక్టర్




**నందలూరు మేజర్‌న్యూస్:** రాజంపేట సబ్ కలెక్టర్ ఏ ఎస్ భావన బుదవారం నందలూరు మండలంలోని అడపూరు గ్రామం నందు జరిగిన రైతన్నమీకోసంకార్యక్రమాన్నిసందర్శించడంజరిగింది. రైతులతో ముఖాముఖిగా మాట్లాడుతూ రైతన్న మీకోసం యొక్క ఉద్దేశాలను రైతులకు తెలియజేయడం జరిగింది. రాజంపేట సబ్ కలెక్టర్ ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలియజేసిన ఐదు ప్రధాన సూత్రాలను నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు ,అగ్రిటెక్ ,ఫుడ్ ప్రాసెసింగ్ మరియు ప్రభుత్వం అందిస్తున్న సహాయం ల గురించి రైతులకు వివరించారు .అదేవిధంగా రైతులు ఏ ఏ పంటలు సాగు చేస్తున్నారు దాంట్లో ఎలాంటి మద్దతు ధర లభిస్తుంది అన్ని విషయాల గురించి రైతులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు జగ్గం శెట్టి సుబ్బయ్య , మండల క్లస్టర్ పసుపులేటి ప్రవీణ్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రసాద్ , మండల వ్యవసాయ అధికారి మల్లికార్జున , మార్కెట్ యార్డ్ డైరెక్టర్ సుబ్బయ్య , సచివాలయం సిబ్బంది మరియు రైతులు పాల్గొనడం జరిగినది.

# విద్యార్థుల భవిష్యత్తు ఉపాధ్యాయుల చేతులు ఉంది



**గాలివీడు,మేజర్‌న్యూస్:** విద్యార్థుల భవిష్యత్తు ఉపాధ్యాయుల చేతులలో ఉందని వారిని ఎలా కావాలంటే అలా తీర్చిదిద్యా బాధ్యత మీ పైనే ఉన్నదని మండల విద్యాధికారులు శ్రీనివాసులు, నాగరాజు పేర్కొన్నారు. బుధవారం మండలంలోని వెలిగల్లు ప్రాథమికోన్నత పాఠశాలలో బదిలీపై వెళ్లిన హేమలత, కవిత, కళ్యాణి ,శైలజ ,శరత్చంద్ర, ఉపాధ్యాయుల వీడ్కోలు సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయునికి బదిలేనిది తప్పనిసరి అని పేర్కొన్నారు ఉపాధ్యాయులు ఎక్కడ ఉన్న విద్యార్థుల అభివృద్ధి మరియు వారిని ఉన్నత విద్యావంతులుగా తీర్చి దుద్దే బాధ్యత తీసుకోవాలని పేర్కొన్నారు. విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందించడంతోపాటు నైతిక విలువలను పెంపొందించడానికి కృషి చేయాలన్నారు. అనంతరం బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు సుబ్రహ్మణ్యం మాజీ వర్ఫ్ బోర్డ్ మెంబర్ మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పీఠికే -రాజ్యాంగం యొక్క ఆత్మ

**కలికిరి మేజర్ న్యూస్:** కలికిరి మండలం, ఆదిస్ ఇండియన్ హై స్కూల్ లో నవంబర్ 26న సంవిధాన దివస్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగం యొక్క పీఠికే రాజ్యాంగం యొక్క ఆత్మ అని దాని ద్వారా పౌరులందరికీ న్యాయం, స్వేచ్ఛ,సమానత్వం సౌభ్రాతృత్వం అందుబాటులో ఉంటాయని తెలిపారు. ప్రతి ఏటా నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవాన్ని జరపాలని కేంద్ర ప్రభుత్వ గజట్లో ప్రకటించబడిందని ఆయన తెలిపారు. అంబేద్కర్ 12వ జయంతి సందర్భంగా సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పిల్లలందరి చేత భారత రాజ్యాంగ ప్రవేశికను తెలుగులోనూ ఇంగ్లీషులోనూ ప్రమాణం చేయించారు. విద్యార్థులందరూ వ్యక్తి గౌరవాన్ని జాతి ఐక్యతను మరియు అఖండతను సంరక్షిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ సుజాత, ప్రధానోపాధ్యాయిని షాహిన, శివకుమార్,నాగజ్యోతి, అమీర్ మియా, అనూష,సబిహా, ఫరహా, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యలపైజనసేన జనవాణి




### మొట్టమొదటిసారిగా ప్రజా సమస్యలపై అడుగుపెట్టిన జనసేన ఎమ్మెల్యే

**చిట్వేలి, మేజర్ న్యూస్ :** చిట్వేలి మండలంలో జనసేన గ్రామస్థాయి నుంచి పురుడు పోసుకునేందుకుఅప్పటినుండి ఇప్పటిదాకా పురిటినొప్పితో బాధపడుతూ 11 సంవత్సరాలు అవస్థలు పడుతూ నొప్పిని భరించి మరి మండలంలో జనసేన జెండా ఎగిరిన సంగతి అందరికీ తెలిసిందే. గ్రామస్థాయి లో ఎక్కడుంది మీ పార్టీ అంటూ హేళన చేసిన వారికి నోటు మీద వేలు వేసుకునేలా జనసేన పార్టీ కార్యచరణ మొదలుపెట్టిందా. అవును మొదలు పెట్టామని జనసేన నాయకులు చెబుతున్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్, గ్రామస్థాయి నుండి జనసేన జెండా రెపరెపలాడాలి వాటిపై కార్య చరణ బాధ్యత నాది అన్న భరోసా ఇచ్చిన అధినేత మాటలకు జనసైనికులు గుండెల నిండా ధైర్యాన్ని నింపుకొని జండా ఎగరవేస్తున్నారు. కష్టపడిన ప్రతి జనసేన కార్యకర్తకు అండగా నిలుస్తానన్న అధినేత భరోసా కార్యకర్తలకు మనసులో నాటకు పోయింది. కూటమి ప్రభుత్వం ఏర్పడి సుమారు రెండు సంవత్సరాలు కావస్తున్న మొట్టమొదటి సారిగా మారుమూల ప్రాంతమైన చిట్వేలి మండలంలో ఈ నెల 28వ తేదీ శుక్రవారం ఉదయం తొమ్మిది గంటల 30 నిమిషాల నుండి ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో అధిష్టానం ఆదేశాల మేరకు జనవాణి కార్యక్రమం ప్రజల కోసం మేమున్నామని భరోసా ఇచ్చేందుకు ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్, రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర, రైల్వే కోడూర్ మార్కెట్ యాడ్ చైర్మన్ వరలక్ష్మి, మండల స్థాయి నాయకులతో కార్యకర్తలతో కలిసి ప్రజా సమస్యల పరిష్కార వేదికగా భారీ ఎత్తున జనవాని కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలుస్తుంది. మొదటి నుండి మండలంలో ఉన్న జనసేన నాయకుల పట్ల జండా మోసిన కార్యకర్తల పట్ల పూర్తి క్లారిటీగా ఉన్నట్లు అధిష్టానం మండలాలపై దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. పార్టీని నమ్ముకుని 11 సంవత్సరాలు జండా మోసిన జన సైనికుడికి అధినేత మాట వినగానే కొండంత అండ వచ్చిందిలేని ఒకవైపు ఆనంద పడుతూ మరోవైపు కుట్ర రాజకీయాలు జరుగుతున్నాయి అన్న మాటలు మండలంలో వినపడుత ఉండడంతో జనసైనికులు కాస్త ఆందోళన మొదలైంది. ఈ జనవాణి కార్యక్రమం ద్వారా మండల వ్యాప్తంగా సమస్యలు వెల్లువెత్తే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. పూర్తిస్థాయిలో ప్రజలకు నమ్మకాన్ని కల్పించి ప్రజల అభివృద్ధిని కోరుకునే జనసేనకు జనవాణి కొత్త మార్గాన్ని ఎంచిపెట్టినట్లు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్న పట్ల తెలుస్తుంది. ఏది ఏమైనా ప్రజల కొరకు ఒక్క అడుగు ముందుకు వేసి ఇంతటి భారీ కార్యక్రమాన్ని ప్రజల కోసం నిర్వహిస్తున్న జనవాని ప్రజలకు ఎంతవరకు మేలు చేస్తుందో చూద్దామంటూ ప్రజలు అనుకుంటున్నారు.

# భక్తిశ్రద్ధల నడుమ శ్రీ పార్వతీ పరమేశ్వర ఆలయ జీర్ణోద్ధారణ

- వైభవంగా శ్రీ రామలింగేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట
- పెద్దఎత్తున తరలివచ్చిన భక్తులు,వివిధ పార్టీల నాయకులు



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్** : మదనపల్లి పట్టణం,నిమ్మనపల్లి రోడ్డు నందు నూతనంగా నిర్మించిన శ్రీ పార్వతీ పరమేశ్వర ఆలయంలో భక్తిశ్రద్ధలనడుమవాతావరణంలో జీర్ణోద్దరణ కార్యక్రమం జరిగింది.బుధవారం ఉదయం రామ్మూర్తి స్వామి ఆధ్వర్యంలో జరిగిన పూజ కార్యక్రమాలకు ప్రధాన అర్చకులు సునీల్ శర్మ,ఆనంద శర్మ,కిరణ్ కుమార్ శర్మ,మోహన్ శర్మ,మధుసూదన్ శర్మ,శేఖర్ స్వామిల సంయుక్త ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా సూర్యోదయ పూర్వం మంత్ర ప్రతిష్ట,భింబ ప్రతిష్ట, విగ్రహప్రతిష్ట,ప్రతిష్టాంగ హోమములు భక్తిశ్రద్ధల మధ్యనిర్వహించారు.మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా సౌజన్యంతో భక్తులకు పెద్దఎత్తున అన్నప్రసాద వితరణ జరిగింది.ఎమ్మెల్యే అందుబాటులో లేని కారణంగా ఆయనకు చరవాణి ద్వారా వేద పండితులు ఆశీర్వచనాలు అందజేశారు.మూడు రోజులపాటు శ్రీ పార్వతీ పరమేశ్వర ఆలయ కమిటీ సభ్యులు గ్రామ భక్తాదుల సంయుక్త ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి.ఇందులో స్వామి వారి భక్తులు,బసినికొండ గ్రామ ప్రజలు పెద్దఎత్తున శ్రీరామలింగేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించికృపాకటాక్షానికి పాత్రులయ్యారు. చివరిరోజు వేడుకలకు మదనపల్లి డి.ఎస్.పి ఎస్.మహేంద్ర, విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పచ్చిపాల రామకృష్ణ ఆచారి,ఆయన సతీమణి తులసి,టిడిపి నాయకులు జంగాల వెంకటరమణ (జేవీఆర్), మాకినేని చంద్రశేఖర్,సూదిళ్ల సుధాకర్, పెంచు పాడు స్వామి,కత్తి లక్ష్మన్న,వెంకటేష్,కొత్తిండ్లు దొరస్వామి నాయుడు, మంజునాథ్,జనసేన నాయకులు శ్రీరామ రామాంజనేయులు,బిజెపి నాయకులుగుత్తాహరికృష్ణ నాయుడు, పాత్రికేయులు నక్కింటి మోహన, నక్కింటి రవీంద్ర, శ్రీనివాసులు రెడ్డి,ఈశ్వర్ రెడ్డి,మణి కుమార్, నవీన్,మౌల,ఆలయ కమిటీ సభ్యులు,బసినికొండ గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా 76వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

- ప్రజాస్వామ్యంలో పౌరులకు మార్గదర్శకాన్ని సూచించేదే రాజ్యాంగం
- జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్




**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** ప్రజాస్వామ్యంలో దేశ పౌరులకు మార్గదర్శకాన్ని సూచించేదే రాజ్యాంగం అని రాజ్యాంగంలోని పీఠికను ప్రతి ఒక్కరు చదివి అర్థం చేసుకోవాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ సూచించారు. బుధవారం ఉదయం రాయచోటి కలెక్టరేట్లోని పిజి ఆర్ ఎస్ హాల్లో 76 వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాజ్యాంగ నిర్మాత భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, డిఆర్ఓ మధుసూదనరావు లు జ్యోతి ప్రజ్వలన చేసి, పూల మాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈసందర్భంగా జిల్లా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ1949 నవంబర్ 26న ప్రజల అందరి తరపున రాజ్యాంగ సభ భారత రాజ్యాంగాన్ని ఆమోదించిందని, అందువల్లనే నవంబర్ 26ను దేశ ప్రజలందరూ రాజ్యాంగ దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. 1947 ఆగస్టు 15న భారతదేశనికి స్వాతంత్రం వచ్చినప్పుడు రాజ్యాంగాన్ని రచించడానికి బాబా సాహెబ్అంబేద్కర్ నాయ కత్వంలో ప్రపంచంలోని అన్ని రాజ్యాంగాలను క్షుణ్ణంగా చదివి, మన దేశంలోనిసాంస్కృతిక,భాషల, తదితర వైవిధ్యాలను దృష్టిలో పెట్టుకొని ప్రపంచంలోనే అత్యుత్తమమైన రాజ్యాంగాన్ని తయారు చేసుకున్నామని తెలిపారు. అలా తయారు చేసుకున్న రాజ్యాంగ ముసాయిదాను 26 నవంబరు 1949న రాజ్యాంగ సభ ఆమోదించిందని తెలిపారు. జనవరి 26, 1950 న భారతదేశం అధికారికంగా గణతంత్ర రాజ్యమైందని, ఆరోజు నుండి భారతదేశ రాజ్యాంగం అమలులోకి వచ్చిందని, నవంబర్ 26, 1949 న భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన రోజు అని తెలిపారు. రాజ్యాంగం ఆమోదం పొంది నేటికి 76 సంవత్సరాలు పూర్తయిందని ఈరోజు రాజ్యాంగ దినోత్సవం జరుపుకోవడం ఎంతో సంతోషంగాఉందన్నారు. రాజ్యాంగంలోని పీఠికను ప్రతిఒక్కరుచదివి అర్థం చేసుకోవాలని, ముఖ్యంగా యువత ప్రజాస్వామ్యంలో పాల్గొనడానికి రాజ్యాంగం తప్పనిసరిగా చదవాలని సూచించారు. రాజ్యాంగ విలువలు మరియు ఆకాంక్షలకు రాజ్యాంగ పీఠిక నిదర్శనం అన్నారు. రాజ్యాంగ పీఠిక లోని ప్రతి ఒక్క పదానికి లోతైన అర్థం ఉంటుందని తెలిపారు. అనంతరం రాజ్యాంగ దినోత్సవ వేడుకలలో భాగంగా జిల్లా రెవెన్యూ అధికారి మధుసూదనరావు రాజ్యాంగ పీఠికను చదువుతూ, కార్యక్రమానికి హాజరైన వారందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి మధుసూదనరావు, కలెక్టరేట్ వివిధ సెక్షన్ల సూపరింటెండెంట్ కలెక్టరేట్ సిబ్బంది,జిల్లాఅధికారులు,తదితరులు పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా అభయాంజనేయ స్వామి మూడవ వార్షికోత్సవ వేడుకలు

- బండలాగుడు పోటీలను ప్రారంభించిన నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు
- అభయ ఆంజనేయస్వామిని దర్శించుకున్న చమర్తి





**ఒంటిమిట్ట, మేజర్న్యూస్ :** ఒంటిమిట్ట మండలం రాజంపేట నియోజకవర్గం బుధవారం నాడుఒంటిమిట్ట మండలం,పెద్ద కొత్తపల్లె గ్రామం నందు పర్యటిస్తూ అభయాంజనేయ స్వామి మూడవ వార్షికోత్సవం సందర్భంగా గ్రామ నాయకులు ఆహ్వానం మేరకు హాజరై స్వామివారిని దర్శించుకుని తెదేపాపార్లమెంట్ అధ్యక్షులు నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజుప్రత్యేకపూజకార్యక్రమాలునిర్వహించారు.అనంతరం ఆలయ ప్రాంగణం వద్ద ఏర్పాటు చేసిన బండలాగుడు పోటీలను చమర్తి జగన్ మోహన్ రాజు ప్రారంభించిన అయన బండలాగుడు విధానాన్ని ఆయన కాసేపు ఆసక్తిగా తిలకించారు.ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట సిఐ నరసింహారాజు. ఒంటిమిట్ట ఎస్సై ప్రణయ్ కుమార్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి, ఒంటిమిట్ట జడ్పీటిసి ముద్దుకృష్ణారెడ్డి, ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ ఎస్వీ రమణ. టిడిపిక్లస్టర్ ఇంచార్జ్. తుమ్మకుంట్ల ఈశ్వరయ్య ,శివారెడ్డి, ఒంటిమిట్ట చెరువు చైర్మన్చెరువుకట్టయానాదయ్య.బొబ్బిలిరాయుడు,కట్టతిమ్మయ్య గారి సుధాకర్. జివ్వాజిమురళి.కట్ట రోగయ్య. పూల రమణయ్య. పలుకూరి యానాది. మద్దెల చంద్ర.గొర్లశీను. టిడిపి మండలపార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# వైసీపీ నాయకులకు అండగా ఉంటా...

### ఎంపీ మిథున్ రెడ్డి



**పీలేరు మేజర్న్యూస్ :** రాజంపేట పార్లమెంట్ సెగ్మెంట్ పరిధిలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు అభిమానులకు కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటానని మనం ఏ తప్పు చేయలేదని అలాంటప్పుడు ఎవరికి భయపడవలసిన అవసరం లేదని ఎన్ని తప్పుడు కేసులు పెట్టిన న్యాయం మన వైపే ఉంటుందని రాజంపేట పార్లమెంట్ సభ్యుడు పెద్దిరెడ్డి వెంకటమిథన్ రెడ్డి తెలిపారు. బుధవారం పీలేరులోని కడప రోడ్డు సాయిరాం వీధిలో ఉన్న మదనమోహన్ రెడ్డి , ఆశ్రయ అపార్ట్మెంట్లో ఉన్న ఉమాకాంత్ రెడ్డి తండ్రి గతంలో మృతి చెందారు . వారి కుటుంబాలకు సానుభూతి తెలుపుటకు ఆయన బుధవారం వచ్చారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ పేద బడుగు బలహీనవర్గాల ఆర్థిక అభివృద్ధికి మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎంత కృషి చేశారని అదే తరహాలో పుంగనూరు శాసనసభ్యుడు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, తంబళ్లపల్లి శాసనసభ్యుడు పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి కృషి చేస్తున్నారనిరాజంపేట పార్లమెంట్ సభ్యునిగా గత పది సంవత్సరాలు ప్రభుత్వ నిధులతోనూ తన సొంత నిధులతోనూ ఎంతో అభివృద్ధి చేశానని త్రాగునీటి సరఫరాకు కావలసిన ప్రాంతాలలో ఆర్వో ప్లాంట్లను ఏర్పాటు చేశానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు మాజీ ఎంపీ ఎన్ రెడ్డప్ప, ఇక్బాల్ అహ్మద్, డిఎంసి మాజీ చైర్మన్ హరీష్ రెడ్డి, ఎంపీపీ సతీష్ రెడ్డి, సర్పంచ్ హబీబ్ భాషా, షాకీర్, రియాజ్, షబ్బీర్, మునీర్పాల్గొన్నారు.

# మదనపల్లి జిల్లా ఏర్పాటుతో నెరవేరిన దశాబ్దాల కల

- కూటమి ప్రభుత్వం,ముఖ్యమంత్రి చంద్రబాబుకి కృతజ్ఞతలు
- మదనపల్లి జిల్లాకు మదనపల్లి పేరునే కొనసాగించాలి
- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రెడ్డి సాహెబ్ వెల్లడి



**మదనపల్లె,మేజర్న్యూస్ :** మదనపల్లి జిల్లా సాధనలో అలుపెరగని పోరాటం చేసిన ప్రజా సంఘాలు,కుల సంఘాలు,రాజకీయ పార్టీలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలను విస్మరించి సంబరాలు చేసుకోవడం వారి మనోభావాలను విస్మరించడమేనని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రెడ్డి సాహెబ్ అన్నారు.బుధవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత వైయస్సార్సీపి ప్రభుత్వం రాష్ట్రంలో 26 జిల్లాలను ఏర్పాటు చేస్తే,ప్రస్తుత కూటమి ప్రభుత్వం ప్రజల మనోభావాలను గుర్తించి మరో మూడు జిల్లాలను ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేశారు.ఇందులో ముఖ్యంగా మదనపల్లె ప్రజల దశాబ్దాల కల మదనపల్లి జిల్లాను సాకారం చేస్తూ ప్రభుత్వం ప్రకటించడాన్ని స్వాగతించారు.అలాగే కూటమి ప్రభుత్వానికి,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలిపారు.కేవలం జిల్లాను ప్రకటించడం తో సరిపెట్టుకుంటే ప్రజలు హర్షించరని,జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చేసుకునే దిశగా అందరూ సమన్వయం చేసుకొని ముందుకు వెల్లి సాదించు కున్నప్పుడే ప్రజల ఆకాంక్ష సాకారమవుతుందన్నారు.స్వాతంత్రానికి పూర్వం నుంచి మదనపల్లికి ఉన్న పేరును గుర్తిస్తూ మదనపల్లి పేరునే జిల్లాకు పెట్టాలని,లేదంటే మదనపల్లి పేరు మసక బారుతుం దన్నారు.మదనపల్లిజిల్లాను సాధించుకోవడానికి అహర్నిశలు శ్రమించిన ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు.ఇందులో కాంగ్రెస్ పార్టీ కూడా రాజీలేని పోరాటం చేసిందని గుర్తు చేశారు.భవిష్యత్తులోనూ జిల్లా సాధన కోసం కృషి చేసిన అందరూ ఐక్యంగా జిల్లా అభివృద్ధి కోసంకలిసికట్టుగాఅభివృద్ధిచేసుకునే దిశగా ముందుకుసాగుదామన్నారు.అలాగేనియోజకవర్గ ప్రజలందరికీరాజ్యాంగదినోత్సవశుభాకాంక్షలు తెలిపారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మహబూబ్పీర్,శరత్ రెడ్డి,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆపస్ పెద్దమండ్యం మండల కమిటీ ఎన్నిక ఏకగ్రీవం

– అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి రమణారెడ్డి వెల్లడి



**పెద్దమండ్యం,మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (ఆపస్) పెద్దమండ్యం మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి రమణారెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగింది.ఈ సందర్భంగా రమణారెడ్డి మాట్లాడుతూ ఆపస్ ఉపాధ్యాయ సమస్యల కోసం నిరంతరం పోరాడుతూ మరియు ఉపాధ్యాయులు,విద్యార్థులలో దేశభక్తి భావాలు పెంపొందించడం కోసం కృషి చేస్తుందన్నారు.జిల్లా అధ్యక్షులు నరసింహులు,సహాధ్యక్షులు పచ్చర్ల సుధాకర్ ఎన్నికల అధికారులుగా వ్యవహరించారు.అనంతరం మండల కమిటీని ఏకగ్రీవంగాఎన్నుకోవడంజరిగింది.మండలగౌరవ అధ్యక్షులు ఆర్.సిద్ధారెడ్డి, మండల అధ్యక్షుడు ఎం.కళ్యాణ్ చక్రవర్తి,మండల ప్రధాన కార్యదర్శి బి.చలపతి,ఆర్థిక కార్యదర్శి ఎం.గోపాల కృష్ణ నాయక్,ఉపాధ్యక్షులు కె.నవీన్ కుమార్,కార్యదర్శి ఎం.రామ్మోహన్ నాయక్ ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతన మండల అధ్యక్షుడు కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ పెద్దమండ్యం మండలంలో అపస్ అభివృద్ధికి మండల కమిటీ గట్టిగా కృషి చేస్తుందని, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటం చేస్తామని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో రాష్ట్ర మీడియా సెల్ కన్వీనర్ రెడ్డి రాజేశ్వరి,జిల్లా ఆర్థిక కార్యదర్శి శివ శంకర్,జిల్లా కార్యదర్శి రెడ్డి శేఖర్,సొరకాయల శ్రీనివాసులు,అమరనాథ్,ఆనంద్ తదితర ఆపస్ నాయకులు పాల్గొన్నారు.




# గుండయ్య నాయుడు భౌతిక కాయానికి పార్టీ జెండా కప్పిన నాయకులు

నివాళులర్పించిన చైర్మన్ కేకే చౌదరి – జోహార్ కందుల గుండయ్య నాయుడు అంటూ తెలుగు తమ్ముళ్ల నినాదాలు నివాళులు



**చిట్వేలి,మేజర్న్యూస్ :** తెలుగుదేశం పార్టీకి చిట్వేలి మండలంలో సీనియర్ నాయకులు కందుల గుండయ్య నాయుడు ,మృతి ఆ పార్టీకి తీరని లోటుగా తయారైంది. కే కందులవారిపల్లె, గ్రామమంతా శోకసముద్రంలో పడ్డారు. తెలుగుదేశం పార్టీకి చిట్వేలి మండలంలోని గాక రైల్వే కోడూరు నియోజకవర్గంలోనే ఆ పార్టీలో గుర్తింపు పార్టీ కోసం 40 సంవత్సరాల కృషి పార్టీ కోసం అంకితభావంతో పనిచేసిన ఆయనకున్న ఘన చరిత్ర ఆయన లేని లోటు పూడ్చలేనిదని నాయకులు భౌతిక కాయంపై తెలుగుదేశం పార్టీ జెండాను కప్పి నివాళులర్పించారు. బుధవారం ,అంత్యక్రియల సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల చైర్మన్ కస్తూరి కోటేశ్వర చౌదరి, టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కస్తూరి విశ్వనాథం నాయుడు, మాజీ ఎంపీపీ కట్ట గుండయ్య నాయుడు, న్యాయవాది బాలాజీ, ముఖ్య నాయకులతో కలిసి గుండయ్య నాయుడు భౌతిక కాయానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాకు పెద్దదిక్కుగా ఉన్న మా నాయకుడు లేని లోటు తీర్చలేనిది అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు ఇంటిలో మనిషిలా ఉంటూ ప్రతి పనిని తన పనిగా ఆలోచిస్తూ సేవలందించిన ఆయన మరణం మమెంతో బాధకు గురి చేసిందన్నారు. తెలుగుదేశం పార్టీ అంటే ఆయన ప్రాంతం నమ్మకం అందుకే ఆయనపై ఆ పార్టీజెండా ఆయనతో ఆయనపై కప్పి సాగనంపామని ఆ బాధను చూసి ప్రజలందరూ కన్నీరు పెట్టుకున్న దృశ్యాలను కనులారా చూసి బాధపడ్డామన్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఘన నివాళులర్పిస్తూ జోహార్ గుండయ్య నాయుడు ,అంటూ నినాదాలు చేస్తూ అంత్యక్రియలు నిర్వహించారు. కుటుంబ సభ్యులకు మేమున్నామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీయువనాయకులు కాకర్ల నాగార్జున నాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఆ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# విశ్వం ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

**కురబలకోట,మేజర్ న్యూస్ :** అంగళ్లు సమీపంలోని విశ్వం ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం ఎన్.ఎస్.ఎస్ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం నిర్వహించినట్లు కళాశాల ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ మిస్టర్ అర్షద్ అలీ తెలిపారు.ప్రజల మధ్య రాజ్యాంగపరమైన హక్కులు వాటి సంరక్షణ మొదలైన అంశాలు బాగా ఉండాలని తెలిపారు.భారతదేశంలో ప్రతి సంవత్సరం ఈ సందర్భంగా నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవం జరుపుకొంటారని దీనినే జాతీయ చట్ట దినోత్సవం అంటరాన్నారు.వైస్ ప్రిన్సిపాల్ టి.ఎస్.గౌస్ బాషా మాట్లాడుతూ దేశంలో ప్రజలందరూ చట్టంలో సమానులని అందరూ స్వేచ్ఛగా జీవించాలని తెలిపారు.ఎన్.ఎస్.ఎస్ కో – ఆర్డినేటర్ అర్షద్ అలీ మాట్లాడుతూ ఎన్.ఎస్.ఎస్ విద్యార్థులు విద్య మరియు సాంస్కృతిక రంగాలలో కాకుండా భారత రాజ్యాంగం పట్ల గౌరవంతో నడుచుకోవాలని తెలిపారు.డిబేట్,క్విజ్,పోస్టర్ ప్రెజంటేషన్లలో మొత్తం 176 మంది విద్యార్థులు పాల్గొన్నారని,గెలుపొందిన వారికి ప్రశంసా పత్రాలు ఇచ్చామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణా రెడ్డి,వైస్ ప్రిన్సిపాల్ టి.ఎస్.గౌస్ బాషా,ప్లేస్మెంట్ ఆఫీసర్ జె.రవి కుమార్,డీన్ పబ్లిక్ రిలేషన్స్ పూజారి అంజప్ప,అధ్యాపకులు బి.టెక్ విద్యార్థులు పాల్గొన్నారు.



# భారత రాజ్యాంగం ప్రపంచానికే ఆదర్శం



**రాయచోటి రూరల్, మేజర్న్యూస్:** భారతదేశాన్ని సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక,ప్రజాస్వామ్య, గణతంత్ర దేశం గా 1949 నవంబర్ 26 అమలు పర్చుకున్న భారత రాజ్యాంగం ప్రపంచానికే ఆదర్శం అని ప్రజాసంఘాల నాయకులు కొనియాడారు. బుధవారం అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటిలో పలు ప్రజాసంఘాల నేతలు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా రాజ్యాంగ దినోత్సవం జరుపు కున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పౌరులందరికీ సాంఘిక, ఆర్థిక,రాజకీయ మనే సమాన న్యాయంతో పాటు ఆలోచన,భావప్రకట, విశ్వాసం, ధర్మం, ఆరాధనల్లో స్వాతంత్ర్యం, అవకాశంలోను, అంతస్తుల్లోను సమానత్వం చేకూర్చడం తోపాటువ్యక్తి గౌరవాన్ని, జాతీయ సమైక్యతను సంరక్షిస్తూ సౌభ్రాత్వత్వాన్ని పెంపోందిస్తూ భారత రాజ్యాంగం రూపొందించ బడిందని అంతేకాకుండా భారత రాజ్యాంగం ప్రపంచంలో నాలు దిశల కీర్తింపపడుతోందా న్నారు.భారతీయ అంబేద్కర్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లం తాతయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల ఐక్యవేదిక కన్వీనర్ టి ఈశ్వర్ పౌరహక్కుల సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులుసి, వెంకటేశ్వర్లు, పాటూరి రెడ్డయ్య స్వర్ణకారుల సంఘం జిల్లా నాయకులు అక్బర్ అలీ, ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు పాల్గొన్నారు.

# వెలుగు సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డికి అత్యున్నత పురస్కారం

– న్యూడిల్లీలో సేవారత్న అవార్డు ప్రదానం

**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** అంబేద్కర్ పూలే ఫౌండేషన్ ఆధ్వర్యంలో వెలుగు వ్యవస్థాపకులు ఉదయ్ మోహన్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. దశాబ్దాల కాలంగా సమాజ సేవ చేస్తూ విభిన్న ప్రతిభావంతులకు పేద,బడుగు,బలహీన వర్గాలకు వృద్ధులకు తన ప్రత్యేక చొరవతో వెలుగు అనే సంస్థనుస్థాపించిఅనేక రకాలుగా సేవలందిస్తున్నటువంటి మదనపల్లికి చెందిన ఉదయ్ మోహన్ రెడ్డికి బుధవారం న్యూఢిల్లీలో అంబేద్కర్ పూలే ఫౌండేషన్ జరిపిన భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలలో సేవారత్న అవార్డును ప్రదానం చేసి ప్రత్యేకంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఏపీఎఫ్ వ్యవస్థాపకులు మరియు మాజీ మంత్రి పరసారత్నం,చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ల ప్రసాదరావు,మాజీ మంత్రి మారెప్ప,ఐఏఎస్ పరుశురాం తదితరులు దేశవ్యాప్తంగాపాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉదయ్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రముఖులసమక్షంలోసేవారత్నఅవార్డుఅందుకోవడం ఆనందంగా ఉందన్నారు.ఈ అవార్డు తన బాధ్యతను మరింత పెంచిందని,భవిష్యత్తులో మరింత సేవ చేయడం లక్ష్యంగా ముందుకు సాగుతానని ఆయన స్పష్టం చేశారు.



## కారు లారీ ఢీ ఇద్దరు దుర్మరణం..

సంఘటనా స్థలాన్ని పరిశీలించిన డిఎస్పి మహేంద్ర..



**ములకలచెరువు, మేజర్ న్యూస్** : ములకలచెరువు మండలంలోని వేపూరి కోట పంచాయతీ ఆవులవారిపల్లి క్రాస్ సమీపంలో బుధవారం ఉదయం కారు లారీ ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరు దుర్మరణం చెందారు. పోలీసుల సమాచారం మేరకు వివరాలిలా ఉన్నాయి. అన్నమయ్య జిల్లా కొక్కంటి క్రాస్ కు చెందిన వెంకటరమణ(64) ఆర్టీసీ రిటైర్డ్ కండక్టర్, రాజశేఖర్ (40) మగ్గాలు నడుపుతూ జీవనం సాగించే వీరు మదనపల్లిలో స్థిరపడ్డారు. అన్నమయ్యజిల్లా, తనకల్లు మండలం తనకల్లు మండలం తవళం గ్రామంలో బంధువుల వివాహానికి బుధవారం హాజరై వివాహనంతరం కారులో వీరిద్దరూ బయలుదేరారు. అన్నమయ్య జిల్లా వేపూరు కోట వద్ద ఎదురుగా వస్తున్న లారీని ఢీకొనడంతో కారు నుజ్జునుజ్జై ఇద్దరూ అక్కడికక్కడే మృతి చెందారు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన ములకలచెరువు సీఐ వెంకటేశులు సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకొని మృతి చెందిన వారి వివరాలు సేకరించి పోస్టుమార్టం నిర్మితం మృతదేహాలను మదనపల్లికి తరలించారు.అనంతరం మదనపల్లి డీఎస్పీ మహేంద్ర సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు .కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరసింహుడు తెలిపారు.

## పురాతన ఆలయాల అభివృద్ధికి చర్యలు

దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ శివయ్య



**గాలి వీడు,మేజర్ న్యూస్** : మండలం లోని పురాతన ఆలయాల అభివృద్ధికి దేవాదాయ,ధర్మాదాయ శాఖ చర్యలు తీసుకుంటుందని ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ శివయ్య పేర్కొన్నారు.బుధవారం నులివీడు దేవరకొండ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం, అరవీడు దొనకొండ గంగమ్మ దేవాలయాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురాతన దేవాలయాలను రిజిస్ట్రేషన్, పబ్లికేషన్ చేయుటకు దేవాదాయ శాఖ సత్వర చర్యలు తీసుకుంటుందన్నారు.అనంతరం ఆయన మండలం లోని 17 గ్రామ పంచాయతీ లలో పురాతన ఆలయాల ను పరిశీలించి ఆలయాల స్థితి గతులను, అర్చకులు,గ్రామస్తులను అడిగి తెలుసుకొన్నారు.

# పార్టీకోసం కష్టపడిన వారికే గుర్తింపు..

– పొలం రెడ్డి దినేష్ కుమార్ రెడ్డి



**ములకలచెరువు, మేజర్ న్యూస్ :**
ములకలచెరువు మండల కేంద్రంలోని కేజీ ఎన్ కళ్యాణమండపంలో బుధవారం మండల కమిటీ ఎంపిక ప్రక్రియ సమావేశం తంబళ్లపల్లె నియోజకవర్గం పరిశీలకులు పోలం రెడ్డి సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్గ విభేదాలు పక్కనపెట్టి పార్టీ బలోపితానికి పార్టీ శ్రేణులందరు కృషి చేయాలని, పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు అధిష్టానంతగిన ప్రాధాన్యతనిస్తుందని తెలుగుదేశం పార్టీ క్రమశిక్షణకు మారుపేరుగా ఉందన్నారు. పార్టీకోసంకష్టపడేవారికి అధిష్టానం తగిన గుర్తింపు నుంచి పదవులను కట్టబెడుతున్నట్లు తెలిపారు. నాయకులు గ్రూపు రాజకీయాలు చేయకుండా కలసికట్టుగా ఉండి పార్టీని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేయాలని కోరారు. రాబోయే స్థానిక ఎన్నికలలో పార్టీకి చెందిన అభ్యర్థులను గెలిపించుకొని, ఘనవిజయం సాధించాలన్నారు. మండల అబ్జర్వర్ టీజీ వెంకటేష్ మాట్లాడుతూ పార్టీ అధిష్టానం మేరకు మండల కమిటీ ఎంపిక జరుగుతుందన్నారు. గతంలో జరిగిన గ్రామ కమిటీ ఎంపీ కలలో ఏవైనా లోటుపాట్లు ఉంటే వాటిని సరిచేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం ములకలచెరువు టిడిపి పార్టీ మండల అధ్యక్షుడుపదవికోసంపలువురు దరఖాస్తు చేసు కున్నారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర టిఎన్ఎస్ వి మాజీ ఉపాధ్యక్షుడు కట్టా దొరస్వామి నాయుడు, స్పెషల్ అబ్జర్వర్ ఆర్టీసీ జోన్చైర్మన్ నాగరాజు,మండల అధ్యక్షుడు పాలగిరి సిద్ధప్ప,సింగల్విండోచైర్మన్ గుత్తికొండ త్యాగరాజు, , సురేష్, కె.వి.రమణ, టిడిపి నాయకులు సిగినర్సింహులు, చెన్న కృష్ణ, వెంకటస్వామి, నాగరాజు, గంగాదేవి తదితరులు పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

-పారా మెడికల్ అధికారి రవికుమార్



**కలికిరి మేజర్ న్యూస్:** కుష్టు వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని పారా మెడికల్ అధికారి రవికుమార్ తెలిపారు. మేడికుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రము పరిధిలో కుష్టు వ్యాధి నిర్ధారణ కార్యక్రమము( లెప్రసికేస్ డిటెక్షన్ క్యాంపెయిన్ ) జరుగు విధానమును ఆయన బుధ వారం క్షేత్ర పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కార్యకర్తలకు ఇంటింటి సర్వే విషయమై పలు సూచనలు చేశారు. ప్రతి వ్యక్తిని తప్పకుండా పరీక్ష చేయాలని అలాగే కుష్టు వ్యాధి అనుమానిత లక్షణాలున్న వారిని ప్రాథమిక ఆరోగ్య కేంద్రము వైద్యులవద్ద కు పంపించి పరీక్ష చేయించి కుష్టు వ్యాధి నిర్ధారణ చేయించాలని, అలాగే కుష్టు వ్యాధి ప్రాథమిక దశలో గుర్తించడం వలన అంగవైకల్యం రాకుండా నివారించవచ్చునని, ఈ కుష్టు వ్యాధి బహుళఔషధచికిత్సద్వారా పూర్తిగా నయమవుతు ందని అలాగే ఈ బహుళ ఔషధ చికిత్స ప్రతి ప్రాథమికఆరోగ్యకేంద్రంలో ఉచితంగా ఇవ్వబడు తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమం ఈనెల 17వ తేదీ నుండి 30వ తేదీ వరకు జరుగుతుంది కావునప్రతి ఒక్కరూ వ్యాధి నిర్ధారణ కార్యక్రమంలో పాల్గొనిఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.అనంతరంఈ కార్యక్రమం గురించి వైద్యాధికారులతోచర్చించడంజరిగినది. ఈ కార్యక్ర మంలో ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ కావ్య గంధ, డాక్టర్ లక్ష్మి ప్రసన్న, పర్యవేక్షణ అధికారి సుధాకర్ ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు

## మదనపల్లి జిల్లా ఏర్పాటుతో నెరవేరిన ప్రజల చిరకాల ఆకాంక్ష

– ఆర్టీసీ 1,2 డిపోల గౌరవాధ్యక్షులు నాగూర్ వలి హర్షం – సీఎం చంద్రబాబు,ఎమ్మెల్యే షాజహాన్ బాషాలకు కృతజ్ఞతలు



**మదనపల్లె,మేజర్న్యూస్ :**
మదనపల్లి జిల్లా ఏర్పాటుతో ఈ ప్రాంత ప్రజల దశాబ్దాల ఆకాంక్ష నెరవేరిందని మదనపల్లి ఏపీఎస్ఆర్టీసీ 1,2 డిపోల ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షులు నాగూర్ వలి (షో ఆప్ శీనా) పేర్కొన్నారు.ఈ సందర్భంగా బుధ వారం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికలకు ముందు మదనపల్లి పర్యటనలో భాగంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మదనపల్లి జిల్లాగా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారన్నారు.ప్రస్తుతం జిల్లాగా ఏర్పాటు చేసి ఆ హామీని నిలబెట్టుకున్నారని కొనియాడారు.గత వైసిపి ప్రభుత్వంలో ఆ పార్టీ నాయకులు ఇక్కడి ప్రజల మనోభావాలను,ప్రజాసంఘాల ఉద్యమా లను పరిగణనలోకి తీసుకోకుండా మదనపల్లిని జిల్లా చేయకుండా నిర్లక్ష్యం చేశారన్నారు.దీంతో అప్పుడు తెలుగుదేశం పార్టీలో తమతోపాటు వివిధ ప్రజాసంఘాలు అనేక ఉద్యమాలు చేపట్టామ న్నారు. వైసిపి ప్రభుత్వం తమపై అక్రమ కేసులు బనాయించిందన్నారు.అయినప్పటికీ వెనక్కి తగ్గకుండామదనపల్లిజిల్లాకోసంపోరాట పోరాటా లు చేశామని గుర్తు చేశారు.ఎంతో సుదీర్ఘమైన చరిత్ర కలిగిన,ప్రశాంతమైన వాతావరణం కలిగిన మదనపల్లి జిల్లాగా ప్రకటించిన ఈరోజు ఇక్కడి ప్రజలకు పండుగ రోజు అని కొనియాడారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,మంత్రి నారా లోకేష్ బాబు,ఎమ్మెల్యే షాజహాన్ బాషాలకు మదనపల్లి ప్రజలతరపునకృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

# మదనపల్లె జిల్లా ప్రకటనతో జనసేన ఆధ్వర్యంలో సంబరాలు

– హాజరైన బిజెపి,జనసేన,టిడిపి నాయకులు – రాయలసీమ కో- కన్వీనర్ గంగారపు రాందాస్ చౌదరి హర్షం



**మదనపల్లె,మేజర్న్యూస్ :** మదనపల్లి టమోటో మార్కెట్ యార్డ్ ఎదుట జనసేన పార్టీ రాయలసీమ కో–కన్వీనర్ గంగారపు రాందాస్ చౌదరి,మదనపల్లి మార్కెట్ యార్డ్ చైర్మన్ జంగాల శివరామ్ రాయల్ ఆధ్వర్యంలో మదనపల్లిను జిల్లాగా ప్రకటించిన సందర్భంగా స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకొన్నారు.ఈ సందర్భంగా జనసేన పార్టీ రాయలసీమ కో–కన్వీనర్,మదనపల్లి జనసేన పార్టీ ఇంచార్జి గంగారపు రాందాస్ చౌదరి మాట్లాడుతూ మదనపల్లె ప్రజల చిరకాల వాంఛ,అన్ని అర్హతలు కలిగిన మదనపల్లికి ఎన్నో సంవత్సరాల చరిత్ర కలిగిన నేపథ్యం ఉందన్నారు.మదనపల్లిను జిల్లాగా ప్రకటించి నందుకు కూటమి ప్రభుతానికి కృతజ్ఞతలు తెలిపారు.మదనపల్లి జిల్లా కావాలని గత వైసీపీ ప్రభుత్వంలో జనసేన,తెలుగుదేశం,బీజేపీ,ఇతర పార్టీల నాయకులు మదనపల్లి జిల్లా కోసం ఉద్యమాలు,ధర్నాలు చేస్తుంటే కనీసం చర్చలు జరిపేందుకు ఇష్ట పడలేదని, కానీఎన్నికల ముందు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయు డు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మదనపల్లి జిల్లాగా ప్రకటిస్తామని హామీ ఇచ్చి ఆ మాట నిలబెట్టుకొన్నందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్,బీజేపీ పెద్దలకు మదనపల్లి ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలిపారు.అదే విధంగా రాష్ట్రంలో ఉన్న 29 జిల్లాల్లో మదనపల్లి ని అగ్రగామీగా నిలిపేందుకు జనసేన పార్టీ తరపున సాయి శక్తుల కృషి చేస్తామని,అలాగే మదనపల్లి, తంబళ్లపల్లి, పీలేరు, పుంగనూరు నియోజకవర్గాల అన్నింటి అభివృద్ధి దిశగా అడుగులు వేస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ అజ్మతుల్లా ఖాన్,ఏఎంసి వైస్ చైర్మన్ రామిశెట్టి ఆంజనేయులు,రాష్ట్ర చేనేత ప్రధాన కార్యదర్శి అడపా సురేంద్ర,పట్టణ అధ్యక్షులు నాయని జగదీష్ బాబు,బండి మనోహర్,జిల్లా జాయింట్ సెక్రటరీ గజ్జల రెడ్డప్ప,డైరెక్టర్లు రోణూరు బాబు,గడ్డం లక్ష్మీపతి,సుబ్రమణ్యం రెడ్డి,పట్టణ ప్రధాన కార్యదర్శి కావలి రెడ్డమ్మ,పట్టణ ఉపాధ్యక్షులు పరం నగేష్,రాజారెడ్డి,పట్టణ ప్రధాన కార్యదర్శి వరికొల్ల నాగ రాజు,పట్టణ సెక్రెటరీలు నాగవేణి,పద్మావతి, మల్లి కార్జున,బర్నేపల్లి రవి కుమార్,శరవణ,పూల నాగ రాజు,రెడ్డి ప్రసాద్,కొండయ్య,నాగరాజులు పాల్గొన్నారు.



## ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

**కలికిరి మేజర్ న్యూస్:** భారత రాజ్యాంగ అమలు దినోత్సవం ను కలికిరి మండలం అంబేద్కర్ విగ్రహం వద్ద మాల మహానాడు రాష్ట్ర అధికార ప్రతినిధి హరి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన గొప్పతనాన్ని కొనియాడారు. అనంతరం ఎస్టిడి హరీ మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అమలు కావడం ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ ప్రజలు ఎంతగానో అభివృద్ధి చెందారని అన్నారు. తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ హరికుమార్, సిబ్బంది ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగ దినోత్సవమును ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా వైయస్సార్ విద్యార్థి విభాగం జిల్లా ఉపాధ్యక్షులు మలతోటి నరేష్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులు ఎంతో శ్రమించి నిర్మించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్టి రమణ, మాల మహానాడు మండల అధ్యక్షుడు సతీష్, సురేష్, ఎం సహదేవయ్య, జవహర్, రహిమాన్, గణేష్,నరేష్, జిల్లా మాల మహానాడు ఉపాధ్యక్షురాలు కాకి గీతాంజలి, హరి, సుభద్ర, రత్నమ్మ పాల్గొన్నారు.

## రైతన్న కోసం ఎన్నో అభివృద్ధి పథకాలు

### - పశు సంవర్ధక శాఖ ఏడి డాక్టర్ సుమిత్ర




**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్:** తంబళ్లపల్లె మండలంలోని కన్నెమడుగు గ్రామంలో జరిగిన రైతన్నకు మీకోసం కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ ఏడి డాక్టర్ సుమిత్ర, మండల పశు వైద్యాధికారి డాక్టర్ విక్రమ్ రెడ్డి, వ్యవసాయ సహాయకులు నవ్య లు రైతన్నకు వ్యవసాయంలో ప్రభుత్వం రైతుల కోసం అమలు చేస్తున్న అభివృద్ధి పథకాలు, వ్యవసాయం, పాడి పరిశ్రమ,అనుబంధ రంగాలలో ప్రకృతి వ్యవసాయం, పశుగ్రాస పెంపకం పై నూతన సాంకేతిక పద్ధతులతో పాటు వ్యవసాయ సంబంధిత సమస్య లను అధికారులు అవగాహన కల్పించారు.అదే విధంగా తంబళ్లపల్లె దళితవాడలో ఎంపీడీవో పట్నాయక్, గ్రామ వ్యవసాయ అధికారులు సురేష్, రెడ్డి శేఖర్లు ప్రకృతి వ్యవసాయం, పంట మార్పిడి, పాటి పరిశ్రమ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పురుషోత్తం, నరసింహులు ,మాజీ బిజెపి మండల అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమండ్యంలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం



పెద్దమండ్యం,మేజర్ న్యూస్ : భారత రాజ్యాంగ దినోత్సవాన్ని బుధవారం పెద్దమండ్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారులు మనోహర్,రామకృష్ణలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ముసాయిదా కమిటీకి అధ్యక్షుడిగా వ్యవహరించి కమిటీ సభ్యులతో కలిసి సుమారు 2 సంవత్సరాల 11 నెలల 18 రోజులపాటు ప్రపంచంలోని వివిధ దేశాల రాజ్యాంగాలను పరిశీలించి అతిపెద్ద రాజ్యాంగాన్ని రచించారన్నారు.భారత రాజ్యాంగం సర్వోన్నతమైందని,కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వాలకు హక్కులను,విధులను అందించిందన్నారు. విద్యార్థులు రాజ్యాంగం గురించి సమగ్రంగా తెలుసుకోవాలని,రాజ్యాంగాన్ని గౌరవించాలని ప్రతిజ్ఞ చేయించారు.

# ఘనంగా భారత రాజ్యాంగ దినోత్స వ కార్యక్రమం

**-అంబేద్కర్ విగ్రహానికి పూలమాల సమర్పించి నినాదాలు చేపట్టిన ఎమ్మార్పీఎస్ నాయకులు**



**సుండుపల్లె మేజర్ న్యూస్:** సుండుపల్లి మండల కూడలి నందు ఉన్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి మండల ఎంఆర్పిఎస్, ఎం ఎస్ పి అనుబంధ సంఘాల నాయకులు పూలమాలను సర్పించి భారత రాజ్యాంగ దినోత్సవం ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా మండల ఎంఆర్పిఎస్ సీనియర్ నాయకులు మాదిగ మాట్లాడుతూ ప్రపంచ మేధావి అయిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలో ప్రతి ఒక్కరికి స్వేచ్ఛ,సమానత్వం, సార్వభౌత్వం గురించి చదువు ను సమీకరించు బోధించు అనే అంశాలపైన భారత రాజ్యాంగంలో పొందుపరిచి జీవించే హక్కును కూడా ప్రతి ఒక్కరికి కల్పించారని అని ఇప్పటికీ కూడా అంటరానితనం కుల వివక్షత కనబడుతూనే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మార్పీఎస్ నాయకులు నాగేశ్వర మాదిగ మాట్లాడుతూ 200 సంవత్సరాల బ్రిటిష్ పాలనలో మగ్గిన ప్రజలకు మహోన్నత శక్తినిచ్చిన రాజ్యాంగం ఏదైనా ఉందంటే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగమేనని ఈ రాజ్యాంగాన్ని రాయడానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎన్నో అవమానాలు ఎదుర్కొని రెండు సంవత్సరాల 11 నెల 18 రోజు కష్టపడి రాజ్యాంగాన్ని రచించాడని కానీ ఇప్పటికి కూడా రాజ్యాంగంలో పొందుపరిచిన రిజర్వేషన్లు ఉపయోగించడంలో ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ గౌరవ సలహాదారులు వీర నాగయ్య, ఆర్ వీర నాగయ్య మాదిగ, పి విశ్వనాథ మాదిగ, పి ఆంజనేయులు మాదిగ,పి వీరాంజనేయులు మాదిగ, జి చంద్రప్ప నాయుడు, అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలలో ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపులు : ఎంఇఓ త్యాగరాజు



తంబళ్లపల్లె, మేజర్ న్యూస్ నవంబర్ 26: తంబళ్లపల్లె జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థుల్లో సామాజిక సేవాభావం పెంపొందించుకోవాలని ఎంఈఓ త్యాగరాజు సూచించారు. బుధవారం కాలేజీ ప్రిన్సిపాల్ సుధాకర్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ చంద్రశేఖర్ ల ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాలలో ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి నుండి డిసెంబర్ 2వ తేదీ వరకు ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపులో గ్రామాలలో పారిశుద్ధ్యపు పనులు చేపట్టడం, మొక్కలు నాటి సంరక్షణ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం



**పీలేరు మేజర్ న్యూస్:** భారత రాజ్యాంగ దినోత్సవం ఘనంగా జరుపుకొని, సామాజిక న్యాయం స్వేచ్ఛ సౌభ్రాతత్వం ప్రజాస్వామ్య విలువలను ప్రతిష్టాత్మకంగా నిలిపిన రాజ్యాంగ రూపకర్తలను స్మరించుకుంటూ భారత రాజ్యాంగ సృష్టికర్త అంబేద్కర్ కు పూలమాలవేసి నివాళులర్పించిన కూటమి శ్రేణులు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి కోటపల్లి బాబు రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం అమలులోకి వచ్చిన తర్వాత స్వతంత్ర భారతదేశం ఒక సర్వసత్తాక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా అవతరించిందని అన్నారు.భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమానత్వం రక్షణ హక్కులతో పాటు విలువలను కాపాడే మహోన్నత గ్రంథమని ప్రతి పౌరుడు ఆయన ఇచ్చిన సూచనలను,విలువలని కాపాడాలని ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో పీలేరు మండల అధ్యక్షులు వారణాసి శ్రీకాంత్ రెడ్డి, ఏఎంసి చైర్మన్ పురం రామమూర్తి, పీలేరు డిపో ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ కొత్తపల్లి శ్రీనాథ్ రెడ్డి, పీలేరు పట్టణ అధ్యక్షులు దలవాయి సురేష్ కుమార్ రెడ్డి, పంచాయతీ ఈవో బ్రహ్మానంద రెడ్డి, అలియాస్ కంచి సూరి, శ్రీ అంకాలమ్మ ఆలయ చైర్మన్ కోడి రామకృష్ణారెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి పసుపులేటి లక్ష్మీకర,ప్రముఖ నాయకులు పోలిశెట్టి సురేంద్ర, జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి కలప రవి. రచయిత, కవి అబ్దుల్ ఖాదర్, టిడిపి సీనియర్ నాయకులు జయచంద్రారెడ్డి అలియాస్ జయన్న, కోటపల్లి యువ నాయకులు గుర్రం నరేష్ కుమార్ రెడ్డి,దేవి రెడ్డి వెంకటరమణారెడ్డి, రైతు డైరెక్టర్ గోళ్ళ కిషోర్ నాయుడు, పీలేరు నియోజకవర్గ తెలుగు యువత అధికార ప్రతినిధి స్పోర్ట్స్ మల్లి, మైనార్టీ నాయకులు అతిక షఫీ, కే జి ఎన్ రెడ్డి భాష,రెడ్డి ముని, తదితరులు పాల్గొన్నారు.